జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ శనివారం 3 అక్టోబర్ 2026 సంపుటి : 16 సంచిక : 207 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558
శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి
Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

# ఆక్రమణకు చెరువు



బోధన్ : భూముల ధరలు పెరుగుతుండటంతో కొందరి కన్ను చెరువుల శిఖం భూములపై పడింది. ఉమ్మడి బోధన్ మండలంలో పొలాలను ఆనుకుని చెరువులు ఉన్న చోట్ల కొందరు ఏటా కొంత శిఖం భూమిని తమ పొలాల్లో కలిపేసుకుంటున్నారు. యథేచ్ఛగా చదును చేసి సాగు చేస్తున్నారు. కబ్జాలపై రైతులు, గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదులు సైతం చేస్తున్నారు. ఇది సాలూర మండలం కుమ్మన్‌పల్లిలోని తౌర చెరువు. దీని కింద 292 ఎకరాల ఆయకట్టు ఉంది. మొత్తం చెరువు విస్తీర్ణం 64 ఎకరాలు కాగా ఏటా కొంత ఆక్రమణకు గురవుతోంది. దీంతో చెరువులో నీళ్లు లేక పంటల సాగు విస్తీర్ణం తగ్గిపోతోందని ఆయకట్టు కర్షకులు వాపోతున్నారు.

జాడిజమాల్‌పూర్‌లోని చెరువు ఆక్రమణకు గురైందని ఆ గ్రామ మత్స్యకారులు గత జూన్‌లో నీటిపారుదల శాఖ అధికారులు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇప్పటివరకు చెరువు కబ్జాపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు. బెల్లాల్ చెరువు విస్తీర్ణం మొత్తం 765 ఎకరాలు కాగా ఈ చెరువు సైతం క్రమంగా కబ్జాకు గురవుతోంది. రెవెన్యూ, నీటిపారుదలశాఖ దస్త్రాల ప్రకారం బోధన్ ఉమ్మడి మండలంలో మొత్తం 46 చెరువులు, కుంటలు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 2,400 ఎకరాల ఆయకట్టు ఉంది. చెరువులు పూర్తి విస్తీర్ణంలో విస్తరించి ఉంటే నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. దీంతో ఆ గ్రామాల్లో తాగు, సాగు అవసరాలు తీరడంతో పాటు మత్స్య సంపదకు మేలు జరుగుతుంది. ఆక్రమణల కారణంగా భూగర్భ నీటిమట్టం, నీటి నిల్వ సామర్థ్యం, ఆయకట్టు విస్తీర్ణం తగ్గుతోందని కర్షకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు, రైతులు కోరుతున్నారు. నీటిపారుదలశాఖ డీఈఈ నగేష్ మాట్లాడుతూ.. చెరువు శిఖం భూములను ఆక్రమించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు

# భారీ ఇంటి దొంగతనం కేసును ఛేదించిన బాన్సువాడ పోలీసులు

రూ.56 లక్షల విలువైన 31.2 తులాల బంగారం, 3 కిలోల వెండి స్వాధీనం
సాంకేతిక ఆధారాలతో నిందితుల కదలికలపై నిఘా..
హైదరాబాద్‌కు తరలిస్తుండగా ఇద్దరి అరెస్ట్




**కామారెడ్డి టౌన్ అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి)** బాన్సువాడ పట్టణంలోని గౌలిగూడ కాలనీలో జరిగిన భారీ ఇంటి దొంగతనం కేసును బాన్సువాడ పట్టణ పోలీసులు ఛేదించారు. తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి భారీగా బంగారు, వెండి ఆభరణాలు, నగదు దోచుకెళ్లిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ.56 లక్షల విలువైన 31.2 తులాల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి ఆభరణాలు, రూ.9,700 నగదుతో పాటు నేరానికి ఉపయోగించిన మోటార్‌సైకిల్, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దొంగిలించిన సొత్తును హైదరాబాద్‌లో విక్రయించేందుకు వెళ్తున్న సమయంలో నిందితులను బొగ్గుగుడిసె చౌరస్తా సమీపంలో పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఈ కేసు వివరాలను కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ శుక్రవారం వెల్లడించారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కామారెడ్డి జిల్లా జట్లు పయనం

వేములవాడలో సబ్ జూనియర్ బాలికలు, జూనియర్ బాలుర పోటీలు
క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్, ప్రయాణ ఖర్చులకు దాతల సహకారం



# గాంధీ . . . శాస్త్రీలను స్మరించుకున్న కాంగ్రెస్ శ్రేణులు



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి) :** జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి , లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్ నందు వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం తిలక్ గార్డెన్ వద్ద గల లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి,గాంధీ చౌక్ వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి, నగర అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ లు మాట్లాడుతూ బ్రిటిష్ వారు భారతదేశాన్ని సుమారు 200 సంవత్సరాలు పరిపాలించారని,వారి పరిపాలనలో భారతదేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని దేశానికి స్వాతంత్రం అవసరమని మహాత్మా గాంధీ గారు శాంతి మార్గంలో దేశ ప్రజలను

# గాంధీజీ ఆశయాలే భావితరాలకు మార్గదర్శకం

**సత్యం, అహింస, శాంతి విలువలను ప్రపంచానికి చాటిన మహనీయుడు**

**గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పోచారం**

**బాన్సువాడ, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):** మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకుని బాన్సువాడ పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, సహనం వంటి విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మహాత్మ గాంధీ అని అన్నారు. భారత స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ అనుసరించిన అహింసా మార్గం, ప్రజలను ఏకం చేసిన ఆయన నాయకత్వం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.

గాంధీజీ చూపిన మార్గం నేటి సమాజానికి ఎంతో ప్రాసంగికమని పోచారం అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ



గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన, సామాజిక న్యాయం కలిగిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, స్వచ్ఛత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. గాంధీజీ



ఆలోచనలు, ఆదర్శాలు నేటి తరానికే కాకుండా భావితరాలకు కూడా నిరంతరం మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్‌పర్సన్ కాసుల విజయ, పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కామారెడ్డి జిల్లా జట్లు పయనం

**వేములవాడలో సబ్ జూనియర్ బాలికలు, జూనియర్ బాలుర పోటీలు**

**క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్, ప్రయాణ ఖర్చులకు దాతల సహకారం**

**కామారెడ్డి టౌన్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)** సిరిసిల్ల జిల్లా వేములవాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కామారెడ్డి జిల్లా నుంచి సబ్ జూనియర్ బాలికల జట్టు, జూనియర్ బాలుర జట్లు బయలుదేరాయి. కామారెడ్డి డిస్ట్రిక్ట్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులను పోటీలకు పంపించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కామారెడ్డి జిల్లా జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటేందుకు సిద్ధమయ్యాయి. కబడ్డీ క్రీడకు కామారెడ్డి జిల్లాలో మంచి ఆదరణ ఉందని, గ్రామీణ ప్రాంతాల నుంచి అనేక మంది క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణిస్తున్నారని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రత్యర్థి జట్లను సమర్థవంతంగా ఎదుర్కొని అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని క్రీడాకారులకు సూచించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ జి. భాస్కర్, అధ్యక్షులు బాణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కబడ్డీ క్రీడ అభివృద్ధికి అసోసియేషన్ తరఫున నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం అందించడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేసేలా శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులు పోటీల్లో పూర్తి స్థాయి ఆత్మవిశ్వాసంతో ఆడి



కామారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**క్రీడాకారులకు దాతల ప్రోత్సాహం**

రాష్ట్ర స్థాయి పోటీలకు బయలుదేరుతున్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పలువురు దాతలు ముందుకు వచ్చారు. బాలుర కబడ్డీ జట్టుకు స్పోర్ట్స్ డ్రెస్‌ను ఏ. శ్యామ్ రావు అందజేశారు. అలాగే బాలికల జట్టుకు కే. రాజలింగం, ఏఓ స్పోర్ట్స్ డ్రెస్ అందించి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఇరు జట్ల ప్రయాణానికి అవసరమైన బస్సు చార్జీల కోసం ఎన్. శ్రీనివాస్ రెడ్డి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దాతలు అందిస్తున్న సహకారం క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకు మరింత మంది దాతలు, క్రీడాభిమానులు ముందుకు రావాలని కోరారు.

**క్రీడాకారులకు కోచ్‌లు, మేనేజర్ మార్గదర్శనం**

రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే జట్లకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వాన్ని కోచ్‌లు అందించారు. జట్ల మేనేజర్ చి. శ్రీనివాస్, కోచ్‌లు చి. సంధ్య, గోపి, గణేష్ ఆధ్వర్యంలో క్రీడాకారులు పోటీలకు సిద్ధమయ్యారు. సాధనలో భాగంగా ఆటలోని మెళకువలు, జట్టు సమన్వయం, ప్రత్యర్థి వ్యూహాలను



ఎదుర్కొనే విధానాలపై క్రీడాకారులకు శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడం ద్వారా క్రీడాకారులకు మరింత అనుభవం లభిస్తుందని, భవిష్యత్తులో జిల్లా నుంచి మరిన్ని క్రీడా ప్రతిభలు వెలుగులోకి రావడానికి ఈ పోటీలు దోహదపడతాయని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

**అసోసియేషన్ సభ్యుల అభినందనలు**

ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చి. రాజు, వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, ట్రెజరర్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. నగేష్, జాయింట్ సెక్రటరీ పి. జగదీశ్వర్, ఈసీ సభ్యులు నాగరాజు, రాజేందర్ రెడ్డి, లక్ష్మణ్, ప్రభు నాయక్ తదితరులు పాల్గొన్నారు. అసోసియేషన్ కమిటీ సభ్యులు, కోచ్‌లు, మేనేజర్‌లు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో క్రీడాస్ఫూర్తితో ఆడి ఉత్తమ ప్రతిభ కనబరచాలని, విజయం సాధించి కామారెడ్డి జిల్లాకు గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. కామారెడ్డి జిల్లా నుంచి సబ్ జూనియర్ బాలికలు, జూనియర్ బాలుర జట్లు రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లడం పట్ల క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేములవాడలో జరిగే పోటీల్లో జిల్లా జట్లు మెరుగైన ప్రదర్శన చేసి పతకాలు సాధించాలని జిల్లా క్రీడా వర్గాలు కోరుకుంటున్నాయి.

# తిమ్మక్‌పల్లిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

వీవీజీ రామ్ గ్రామసభలో గ్రామ అభివృద్ధిపై అవగాహన

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు, రైతు కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో వీవీజీ రామ్ (ఎదీ+=వీ) గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అధికారులు, గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామానికి సంబంధించిన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, అందులో గ్రామంలోని వివిధ ప్రాంతాలు, అభివృద్ధి పనులు, సహజ వనరులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తిస్తూ వివరించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు వివరించారు.



గ్రామంలో నీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, వర్షపు నీటి వినియోగం, సహజ వనరుల అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి, వాటిని ప్రణాళికాబద్ధంగా అమలు చేయడంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని గ్రామసభలోని అంశాలను గ్రామస్తులకు వివరించారు. గ్రామ పెద్దలు, రైతులు, యువత,



మహిళలు, యువజన సంఘాల ప్రతినిధులు, రైతు కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ అభివృద్ధికి తమ సూచనలు అందించారు. గాంధీజీ చూపిన గ్రామ స్వరాజ్య స్ఫూర్తితో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజలందరూ సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్రామసభలో ప్రజలు చురుకుగా పాల్గొని తమ సమస్యలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

# క్యాసం పల్లి ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

వీవీజీ రామ్ గ్రామసభలో గ్రామ అభివృద్ధిపై అవగాహన

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసం పల్లి గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ ఉపసర్పంచ్ , వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రకళ వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు, రైతు కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో వీవీజీ రామ్ (వి బి జి రామ్) గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అధికారులు, గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామానికి సంబంధించిన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, అందులో గ్రామంలోని వివిధ ప్రాంతాలు, అభివృద్ధి పనులు, సహజ వనరులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తిస్తూ వివరించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. గ్రామంలో నీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, వర్షపు నీటి వినియోగం, సహజ వనరుల అభివృద్ధి వంటి





అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి, వాటిని ప్రణాళికాబద్ధంగా అమలు చేయడంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రకళ పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని గ్రామసభలోని అంశాలను గ్రామస్తులకు వివరించారు. గ్రామ పెద్దలు, రైతులు, యువత, మహిళలు, యువజన సంఘాల ప్రతినిధులు, రైతు కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ అభివృద్ధికి తమ సూచనలు అందించారు. గాంధీజీ చూపిన గ్రామ స్వరాజ్య స్ఫూర్తితో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజలందరూ సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్రామసభలో ప్రజలు చురుకుగా పాల్గొని తమ సమస్యలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## గాంధీజీ ఆశయాలే మనకు మార్గదర్శకం



**బీర్కూర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**

**బీర్కూర్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బీర్కూర్ గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, ఉప సర్పంచ్ పరమేష్ పంతులు పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి కూడా పూలమాలలు వేసి గౌరవం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరిగే ధర్మతేజ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ దేశానికి చూపిన సత్యం, అహింస మార్గాలు నేటికీ ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. యువత గాంధీజీ జీవితాన్ని, ఆయన సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధితో పాటు ప్రజల్లో సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, శాంతియుత సమాజ నిర్మాణానికి ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీ జయంతి రోజున నిర్వహించిన గ్రామసభ



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 2** లింగంపేట మండలం భవానిపేట్ లో గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామసభ నిర్వహించినట్లు సర్పంచ్ ఆకుల సురేందర్ తెలిపారు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించుకోవాలని పంచాయతీ కార్యదర్శి స్రవంతి సూచించారు ప్రతి ఇంటికి కూడా గుంతల నిర్మాణం, రైతు పంట పొలాలకు రహదారుల నిర్మాణం పై ప్రణాళికల రూపొందించి పనులు ప్రారంభించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ



**ప్రజా జ్యోతి లింగంపేట్ అక్టోబర్ 2** లింగంపేట మండలం మంబోజిపేట్ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి మురికి కాలువలు, పరిసరాల పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్ దీపాల ఏర్పాటు పై చర్చించి తీర్మానాలు చేశారు, గ్రామ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి అధికారులు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లింగంపేట మండలంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి



**ప్రజా జ్యోతి లింగంపేట్ అక్టోబర్ 2** లింగంపేటలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ నాయకుడు బుర్ర నారా గౌడ్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సత్యం అహింస మార్గాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కౌడ రవీందర్, ఉప సర్పంచ్ ప్రసాద్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ దశరథ్ నాయక్, బాలకిషన్, ఎల్లమయ్య, ఏదుల్, తదితరులు పాల్గొన్నారు.

# తాళం పగులగొట్టి భారీ చోరీ.. పోలీసుల వేటతో చిక్కిన దొంగలు!

**రూ.56 లక్షల విలువైన బంగారం, వెండి స్వాధీనం.. ఇద్దరు నిందితుల అరెస్ట్**







**బాన్సువాడ, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):** బాన్సువాడ పట్టణంలోని గౌలిగూడ కాలనీలో జరిగిన భారీ ఇంటి దొంగతనం కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.56 లక్షల విలువైన 31.2 తులాల బంగారు ఆభరణాలు, మూడు కిలోల వెండి, రూ.9,700 నగదును స్వాధీనం చేసుకున్నారు. నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 27న గౌలిగూడ కాలనీకి చెందిన చింతల భాస్కర్ ఇంటికి తాళం వేసి కిరాణా దుకాణానికి వెళ్లారు. కొంతసేపటి తర్వాత తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. ఇంట్లోని లాకర్‌ను పరిశీలించగా బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు, ఇన్వర్టర్ చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయాన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చోరీ జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించడంతో పాటు సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో అక్టోబర్ 2న బొగ్గుగుడిసె చౌరస్తా సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు దండుగుల మైసయ్య అలియాస్ మణికంఠ (25), దండుగుల ఎల్లయ్య అలియాస్ రాజు (20)గా గుర్తించారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారం, వెండి, నగదు తదితర సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో మైసయ్య గతంలోనే ఆరు ఇంటి దొంగతనం కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు వెల్లడైంది. బాధితుడి ఇంటి పక్కనే నివసించే మైసయ్య కొంతకాలంగా వారి రాకపోకలను గమనిస్తూ, ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గుర్తించి పథకం ప్రకారం చోరీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. చోరీ చేసిన సొత్తును హైదరాబాద్‌లో విక్రయించేందుకు ఇద్దరూ వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు వెల్లడించారు. కేసును ఛేదించడంలో కీలకంగా పనిచేసిన బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి, ఎస్‌హెచ్‌ఓ టి. శ్రీధర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్ఐ శిరీషతో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర అభినందించారు. అరెస్టు చేసిన నిందితులను బిచ్కుంద కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

# కేంద్రం వ్యవసాయ కూలీలకు ఉపాధి పెంపు 2లక్షల కోట్లు కేటాయించాలి







**ఎల్ నీనోతో ఏర్పడ్డ కరువు**
**అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం**
**కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బి కిషోర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02(ప్రజా జ్యోతి)** అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం (ఏఐపికెఎంఎస్) కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బి కిషోర్ ఆధ్వర్యంలో రామారెడ్డి మండల కేంద్రంలో ఎల్ నీనోతో ఏర్పడ్డ కరువు పరిస్థితులవల్ల కేంద్రం వ్యవసాయ కూలీలకు ఉపాధి పెంపు కోసం 2లక్షల కోట్లు కేటాయించాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఏఐ పీకే ఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బి కిషోర్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎల్ నీ నో కారణంగా కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయి వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు అదనంగా రెండు లక్షల కోట్ల కేటాయించాలి గ్రామీణ ప్రాంతంలో పని అడిగిన వారందరికీ పని కల్పించాలి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని,రోజు కూలి 700/- ఇవ్వాలని,రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా గ్రామీణ ప్రాంతాలు ఉపాధి పనిని 150 రోజులు కల్పించాలన్నారు. రోజు కూలి 600/- ఇవ్వాలని ఇందిరమ్మ భరోసా సంవత్సరానికి 12000/- వెంటనే అమలు చేయాలని తదితర డిమాండ్లపై వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ రెండో తేదీన దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమానికిపిలుపునిచ్చిందని తెలిపారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం (ఏఐపికెఎంఎస్) ఆధ్వర్యంలో అక్టోబర్ 2 రామారెడ్డి లో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. భవిష్యత్తులో వ్యవసాయ కార్మికులు కూలీలు అందరు పెద్ద ఎత్తున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలకు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐపీకే ఎమ్మెస్ జిల్లా కోశాధికారి ఎస్ కిషోర్ టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ ప్రకాష్ రామారెడ్డి మండల నాయకులు గోపాల్ ప్రసాద్ వెంకన్న గంగన్న తదితర రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)** వ్యవసాయ మార్కెట్ కమిటీ గంజ్‌లో గాంధీ జయంతి వేడుకలు జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ గంజ్‌లో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, స్వచ్ఛత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# గొల్లపల్లిలో గ్రామసభ




**సర్పంచ్ కిషన్ యాదవ్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 02(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం పని గుర్తించుట కొరకు గ్రామ సభ నిర్వహించబడింది ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ కిషన్ యాదవ్, ఉప సర్పంచ్ మధుసూదన్, వార్డు సభ్యులు మంజుల, ప్రభాకర్, రాజమణి, మల్లేష్, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత, జిపిఓ శ్రీకాంత్, ఏఈఓ రాకేష్, మహేశ్వరి , సి ఎ భూలక్ష్మి, అంగన్వాడీ జ్యోతి, ఆశవర్కర్ లక్ష్మి, లావణ్య, మహేష్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ప్రమాదపు అంచున విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు

**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో రోజువారి సంతకు దగ్గరిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు గత కొన్ని సంవత్సరాల నుండి పునరుద్ధరించాల్సి ఉండగా ఇప్పటికీ విద్యుత్ అధికారులు దీనిపై ఈ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మీద ఎలాంటి పునరుద్ధరణ కార్యక్రమాలను నిర్వహించకుండా తాత్సారం చేస్తున్నారని గ్రామంలోని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇక్కడ రోజువారి సంత జరుగుతుంది దానివల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామంలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా విద్యుత్ అధికారులు మరియు గ్రామ ప్రజాప్రతినిధులు ఈ సమస్యకు త్వరగా పరిష్కరించాలని ఇకపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా దీని చుట్టుపక్కల ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# ఉపాధి హామీ పనులతో గ్రామాభివృద్ధికి బాటలు



**బీర్కూర్‌లో వీబీజీ--రాంజీ ప్రత్యేక గ్రామసభ**

**బీర్కూర్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):**బీర్కూర్ మండల కేంద్రంలో శుక్రవారం వీబీజీ--రాంజీ పథకంలో భాగంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభలో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి, ఉపాధి హామీ పనులపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అరిగే ధర్మతేజ మాట్లాడుతూ గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామంలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులను మెరుగుపరచడమే లక్ష్యంగా ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. గతంలో 100 రోజులుగా ఉన్న ఉపాధి హామీ పనిదినాలను 125 రోజులకు పెంచిన నేపథ్యంలో గ్రామంలోని అర్హులైన కూలీలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు రోజువారీ వేతనం లభించడంతో పాటు గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను నిబంధనల ప్రకారం సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులు నిరంతరం కొనసాగేందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.గ్రామంలో చేపట్టాల్సిన పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, కూలీలకు సకాలంలో పనులు కల్పించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ మెహబూబ్, పంచాయతీ కార్యదర్శి గంగారం, ఉప సర్పంచ్ పరమేష్, సొసైటీ వైస్ చైర్మన్ యామా రాములు, వార్డు సభ్యులు కాజా నవాజ్ ఖాన్, మహేష్, భాస్కర్, రఘు, మధు, ఆనంద్, హైమద్, శంకర్, అగ్రికల్చర్ ఏఈ మీనా, సొసైటీ కార్యదర్శి జి. శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రఘు, అవారి గంగారం, విట్టల్, బసవరాజ్ పటేల్, శశికాంత్, బాలకృష్ణ, కుర్రి కృష్ణ, శివకుమార్ యాదవ్, యోగేష్, మెక్క రమేష్, ఓంకార్, అశోక్, గ్రామ యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 2** లింగ పేట మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో సొసైటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల వద్ద ధాన్యం విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ అట్టెం శ్రీనివాస్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# మద్దికుంట గ్రామంలో గ్రామ సభ



**సర్పంచ్ మనిషా రామస్వామి**

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని మద్దికుంట గ్రామపంచాయతీ నిర్వహించిన గ్రామసభలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సర్పంచ్ తాండ్ర మనీషా రామస్వామి ఆధ్వర్యంలో సెక్రెటరీ బండి నరేష్,ఉప సర్పంచ్ ముత్యాలరాజు, గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామానికి సంబంధించినటువంటి ఆదాయవ్యాయాలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏపీఓ ధర్మారెడ్డి,వివో అధ్యక్షురాలు, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్లు,గ్రామ కమిటీ పెద్దలు, గ్రామ యువత గ్రామసభలో పాల్గొని విజయవంతం చేశారు.

# లింబూర్ గ్రామశీలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

**డోంగ్లీ అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామశీలో గ్రామ పంచాయతీ వద్ద శుక్రవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత శివరెడ్డి,ఉప సర్పంచ్, సంతోష్,పంచాయతీ కార్యదర్శి శశిధర్, ఫీల్డ్ అసిస్టెంట్ గౌలే ధమాపాల్, సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



# కామారెడ్డిలో ఘనంగా 'కిసాన్ ఫ్యాషన్ మాల్' ప్రారంభోత్సవం

**వాణిజ్య రంగం విస్తరణతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి: మహమ్మద్ అలీ షబ్బీర్**

**నాణ్యమైన వస్తువులు, మెరుగైన సేవలు ప్రజలకు అందుబాటులోకి రావడం శుభపరిణామం**

**కామారెడ్డి టౌన్, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన చెన్నై షాపింగ్ మాల్, కిసాన్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నూతన షాపింగ్ మాల్స్ ప్రారంభంతో పట్టణంలో వాణిజ్య కార్యకలాపాలకు మరింత ఊతం లభించనుందని నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ విశిష్ట అతిథిగా హాజరై షాపింగ్ మాల్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో నూతన వాణిజ్య సంస్థలు, షాపింగ్ మాల్స్ ఏర్పాటు కావడం శుభపరిణామమన్నారు. పట్టణ ప్రజలకు నాణ్యమైన వస్తువులు, మెరుగైన సేవలు అందుబాటులోకి రావడంతో పాటు వాణిజ్య కార్యకలాపాలు మరింత విస్తరించేందుకు ఇలాంటి సంస్థలు దోహదపడతాయని పేర్కొన్నారు. కామారెడ్డి పట్టణంలో వ్యాపార, వాణిజ్య రంగం అభివృద్ధి చెందడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక వ్యాపారులకు కూడా కొత్త అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. పట్టణంలో పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆధునిక షాపింగ్ సదుపాయాలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు.

**నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు అందించాలి**

చెన్నై షాపింగ్ మాల్, కిసాన్ షాపింగ్ మాల్ యాజమాన్యాలకు మహమ్మద్ అలీ షబ్బీర్ అభినందనలు తెలిపారు. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. కామారెడ్డి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని షబ్బీర్ తెలిపారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పనతో పాటు వ్యాపార, వాణిజ్య రంగం అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కొత్త వాణిజ్య సంస్థల ఏర్పాటుతో పట్టణ ఆర్థిక కార్యకలాపాలు విస్తరించడంతో పాటు అనేక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, కామారెడ్డి పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, ఇప్ప శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజా గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూమని బాలరాజ్ పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు అంజాద్, కన్నయ్య, వాజిద్, జావిద్, కాళ్ల గణేష్, మజీద్, అఖిల, చిట్టిబాబు, గ్యార సాయిలు, లడ్డు, గంగాధర్, అలీబిన్ అబ్దుల్లా, మహేష్, తాటి ప్రసాద్, భూపతి, లక్కపత్ని గంగాధర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మత్, మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు సిరాజుద్దీన్, ముబషీర్, ఖదీర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంత్రి సుమప్రియతో పాటు నాగరాణి, శిరీష, నుస్రత్ బేగం, వైద్య కిషన్‌రావు, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు డేవిడ్, అనిరుద్, సుఫియన్ తదితరులు పాల్గొన్నారు. షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ప్రజలు, స్థానిక వ్యాపారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ప్రారంభమైన షాపింగ్ మాల్స్ కామారెడ్డి పట్టణ ప్రజలకు మరింత విస్తృతమైన షాపింగ్ సదుపాయాలను అందించనున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## గుర్జాల్ తాండ విద్యార్థుల నీటి కష్టాలకు విముక్తి



**ఎమ్మెల్యే ఆదేశాలతో పాఠశాలలో బోర్ ఏర్పాటు**

**గాంధారి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం లోని గుర్జాల్ తండా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న నీటి సమస్యకు పరిష్కారం లభించింది. పాఠశాలలో నీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో గ్రామ సర్పంచ్ స్వాతిబాయి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో బోర్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు తాగునీటితో పాటు ఇతర అవసరాలకు నీటి సౌకర్యం అందుబాటులోకి రావడంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, సర్పంచ్ స్వాతిబాయికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బస్సి ఉదల్‌సింగ్, గ్రామ కార్యదర్శి సంపత్‌కుమార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు దశరత్ నాయక్, లాభానా సమాజ్ అధ్యక్షుడు తాన్‌సింగ్ నాయక్, కారోబార్ జగదీష్, భామన్ దశరథ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత షెడ్ నిర్మాణానికి కర్రపూజ



**ఇస్రోజీవాడిలో ఘనంగా దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గామాత షెడ్ నిర్మాణానికి కర్రపూజ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దుర్గామాత సేవా సమితి నాలుగో సంవత్సరం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, యువత, గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం షెడ్ నిర్మాణానికి సంబంధించిన కర్రపూజను సంప్రదాయబద్ధంగా చేపట్టారు. గ్రామంలో దుర్గామాత ఆలయానికి అనుబంధంగా భక్తులకు, ఉత్సవాల నిర్వహణకు ఉపయోగపడేలా షెడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు సమితి సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం దుర్గామాత సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తి, ఆధ్యాత్మికతతో పాటు గ్రామ ప్రజలను ఏకం చేసే కార్యక్రమాలకు సమితి కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దుర్గామాత సేవా సమితి అధ్యక్షుడు లోకోటి శ్రీకాంత్ మాట్లాడుతూ సమితి ఆధ్వర్యంలో నాలుగో సంవత్సరం సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. దుర్గామాత షెడ్ నిర్మాణం పూర్తయితే భవిష్యత్‌లో పూజలు, ఉత్సవాలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత సౌకర్యవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామ ప్రజలు, దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో దుర్గామాత సేవా సమితి వైస్ ప్రెసిడెంట్ మానేటి ప్రతాప్, సెక్రటరీ లోకోటి వినీత్, క్యాషియర్ కంచర్ల శ్రీకాంత్, సలహాదారుడు లోకోటి తేజ లోకోటి లింగారావు, శేఖర్, సీమాద్రి, రాకేష్, అభినయ్, గుండు రవీందర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని దుర్గామాత ఆశీస్సులతో గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

## పోతంగల్ కుర్దులో ఘనంగా గాంధీ జయంతి.. గ్రామసభ





**గాంధారి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని పోతంగల్ కుర్దు గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ సంతోష్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై గ్రామస్థులతో చర్చించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శేఖర్, పంచాయతీ కార్యదర్శి వనజ, పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవాపూర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు -- గ్రామసభ నిర్వహణ**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం రాఘవాపూర్ గ్రామంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామంలోని గాంధీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ ఎడ్ల వీరిని నరేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలను, సత్యం, అహింస, శాంతి, గ్రామ స్వరాజ్యం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వీబీజీఆర్ఎం (ఎదీ+=వీ) గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై గ్రామసభలో చర్చించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామసభల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. గ్రామంలో ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీరిని నరేష్, ఉపసర్పంచ్ నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవీలత, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గాంధారిలో అభివృద్ధి పనులపై ప్రత్యేక గ్రామసభ





**గాంధారి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి )** గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధారి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ రేణుక--సంజీవ్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. గ్రామంలోని మురుగుకాలువల నిర్మాణం, పరిసరాల పరిశుభ్రత, వీధి విద్యుత్ దీపాల ఏర్పాటు, మంచినీటి కుళాయిల ఏర్పాటు తదితర అంశాలపై గ్రామసభలో చర్చించి పలు తీర్మానాలు చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పనులను వేగవంతం చేయాలని సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాస్కర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, పాలకవర్గ సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## చిన్నమల్లారెడ్డిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు




**గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు**

**అనంతరం వి.బి.జి. రామ్ గ్రామసభ నిర్వహణ**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీజీ దేశానికి అందించిన సేవలను, అహింసా సిద్ధాంతాన్ని ఈ సందర్భంగా గ్రామ నాయకులు, ప్రజలు స్మరించుకున్నారు. గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ కమ్మరి స్వప్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, వార్డు సభ్యులు రాము స్వామి, కస్తూరి, నర్సింలు, రాజమణి, బాలమణి, భార్గవి, పజిల్, జీపీఓ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, ప్రజలు సైతం కార్యక్రమంలో పాల్గొని గాంధీజీకి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో వి.బి.జి. రామ్ గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ సమస్యలు తదితర అంశాలపై గ్రామసభలో చర్చించినట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా గ్రామ నాయకులు పేర్కొన్నారు. గ్రామసభలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో ప్రశాంత వాతావరణంలో జరిగింది.

## ఉపాధి హామీ పనుల పై గ్రామసభ





**డోంగ్లీ అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలం లింబూర్ గ్రామంలో రైతు వేదిక కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ సుజాత శివరెడ్డి అధ్యక్షతన ఉపాధి హామీ పనుల పై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..... 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొత్త పనులు గుర్తింపుకై సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..... గ్రామంలో రైతులకు ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని కోరారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ..... గ్రామంలో రైతులకు సంబంధించిన పొలాలకు సంబంధించిన, అలాగే గ్రామంలోని రహదారులు చుట్టూ ఉన్న కంప చెట్లు, స్మశానాల చుట్టూ ఉన్న కంపచెట్ల ను తొలగించాలని కోరారు. ఈ సమస్యల పై మాట్లాడుతూ.. గ్రామస్తుల అభ్యర్థుల మేరకు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలు అడిగిన సమస్యలను పై అధికారుల ను దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శశిధర్, ఉప సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్, గౌలే దామపాల్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు,

# గంగారం తండాలో గ్రామసభ





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 2** ఇందల్వాయి మండలంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో గాంధీ జయంతి సందర్భంగా వి.బి.జి. రామ్ జీ ఉపాధి హామీ పనుల పట్టికను గ్రామసభలో వివరించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ముఖ్యంగా తాగునీటి సమస్య పరిష్కారంపై గ్రామసభలో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి వాడకు మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, పంట కుంటలు తదితర నీటి సంరక్షణ పనులను చేపట్టే అంశాలపై గ్రామసభలో ఆరా తీశారు. గ్రామంలో నీటి వనరులను సంరక్షించుకోవడంతో పాటు తాగునీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించుకోవాలని గ్రామస్థులు నిర్ణయించారు. ప్రతి ఇంటికి ప్రతిరోజూ సురక్షితమైన తాగునీరు అందేలా చూసుకోవాలని, నీటిని పొదుపుగా వినియోగించాలని, తాగునీటి సరఫరా వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్థులు ప్రతిజ్ఞ చేశారు. గ్రామ తాగునీటి వ్యవస్థను సొంత ఆస్తిగా భావించి సంరక్షించుకోవాలని, నీటి వృథాను అరికట్టి భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడుకోవాలని గ్రామసభలో పిలుపునిచ్చారు.

# గౌడ కులస్తులపై సాంఘిక బహిష్కరణ చేసిన తాళ్ల రాంపూర్ విడిసి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..

మోపాల్, నిజామాబాద్ రూరల్
మండల గౌడ సంఘాల డిమాండ్..



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) అక్టోబర్. 2** ప్రజాస్వామ్య దేశంలో ఉంటూ ఆటవిక చర్యలకు పాల్పడుతున్న తాళ్లరాంపూర్ విడిసి పై ప్రభుత్వం తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని మోపాల్ మరియు నిజామాబాద్ రూరల్ మండల గౌడ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ముదక్పల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో గౌడ కులస్తులపైన, గీత కార్మికుల పైన వీడిసి లా ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, గౌడ కులస్తులు ప్రభుత్వం వారికి కేటాయించిన లైసెన్సుల ద్వారా గీత వృత్తి చేస్తూ జీవనం కొనసాగిస్తుంటే వారిపైన దాడులు చేస్తూ, భయాందోళన గురిచేస్తూ, డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడం, డబ్బులు ఇవ్వకపోతే ఈ విధంగా సాంఘిక బహిష్కరణ చేయడం చట్ట విరుద్ధమని వారు మండిపడ్డారు. రాజ్యాంగం ద్వారా ఏర్పడ్డ ప్రభుత్వాలు, న్యాయ వ్యవస్థ, చట్టాలు, ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ వాటిని బేఖాతారూ చేస్తూ సమాంతరంగా గ్రామాల్లో గ్రామ అభివృద్ధి కమిటీ పేరుతో సమాంతర ప్రభుత్వాలు నడుపుతున్న ఈ విడిసిలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే మోపాల్, నిజామాబాద్ రూరల్ మండలాల నుంచి వేలాది మంది గౌడ సోదరులను ఏకం చేసి "చలో రాంపూర్" కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోపాల్, నిజాంబాద్ రూరల్ మండల గౌడ నాయకులు వేణుగౌడ్, సాయిగౌడ్, దశగౌడ్, దత్తగౌడ్ రాజుగౌడ్, అశోక్ గౌడ్, బాలరాజు గౌడ్, ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి ) అక్టోబర్.** 2 ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సొసైటీలో ఏ గ్రేడ్ రకం ధాన్యాన్ని క్వింటాల్‌కు రూ.2,461, సాధారణ రకం ధాన్యాన్ని క్వింటాల్‌కు రూ.2,441 చొప్పున కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఇందల్వాయి, గన్నారం, చంద్రాయన్‌పల్లి, ఇందల్వాయి తండా, తిరంబక్‌పేట్, గండి తండా గ్రామాల రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ మద్దతు ధరకు సొసైటీ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మారుతి, డైరెక్టర్లు తాళ్లరాజు మల్‌రెడ్డి, గడ్డం గంగారెడ్డి, నామాల గంగాధర్, సీఈవో శ్రీకాంత్, సిబ్బంది కిషన్, రవి. గ్రామ సర్పంచ్ లోకని గంగమని. ఏ ఈ ఓ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి




**ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి) అక్టోబర్. 2.** ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామపంచాయతీ పరిధిలో గాంధీ జయంతి సందర్భంగా విబి జి రామ్ జి ప్లానింగ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి, నీటి సంరక్షణ పనులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి వార్డుకు మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊర కుంటల అభివృద్ధి, బోరు బావుల రీచార్జ్ వంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే నీటి సంరక్షణ పనులు గ్రామానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. విబి జి రామ్ జి కార్యక్రమం పేద ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి అండగా నిలుస్తుందని సర్పంచ్ పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గ్రామ కార్యదర్శి ద్వారా నమోదు చేసి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకట్, వార్డు సభ్యులు సాయిలు, జె. నర్సవ్వ, పి. గంగం భూదేవి, బి. లావణ్య, జి. మమత, కే. మంజుల, డి. గణేష్, పి. రాజేందర్, డి. మహేష్, డి. నికిత, టి. సతీష్, పంచాయతీ కార్యదర్శి జంగం శ్వేత, రాజేశ్వర్, ఏ. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నం.25ను రద్దు చేయాలి

గాంధీ జయంతి సందర్భంగా గాంధీ
విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులు



ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 2 ఎస్‌జీటీ ఉపాధ్యాయులపై పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించాలని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, జీవో నం.25ను రద్దు చేయాలని లేదా తగిన సవరణలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి బాల్కొండ ప్రాంతానికి చెందిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులు శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా ముప్కాల్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (టీఎస్‌యూటీఎఫ్), ఎస్‌జీటీయూ జిల్లా అధ్యక్షులు రమేష్, వెంకటరమణ మాట్లాడుతూ ఎస్‌జీటీ ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఇటీవల జగిత్యాల జిల్లాలో కాంప్లెక్స్ సమావేశం సందర్భంగా ఓ ఉపాధ్యాయుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఉపాధ్యాయులపై ఉన్న ఒత్తిడికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జీవో నం.25ను రద్దు చేయడం లేదా తగిన సవరణలు చేయడంతో పాటు ఉపాధ్యాయులు ప్రశాంతంగా విధులు నిర్వహించే పరిస్థితులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించి, ఉపాధ్యాయులపై అదనపు పనిభారాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెండోరా, ముప్కాల్, బాల్కొండ మండలాల నాయకులు రఘు, ప్రభాకర్, సాయిలు, రాజేష్, విశాల్, రవికుమార్, రాజేశ్వర్తో పాటు మూడు మండలాలకు చెందిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాయిలు, రమాదేవి, విజయలక్ష్మి, సంధ్యారాణి, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్జీటీఏ నిజామాబాద్ జిల్లా నూతన జిల్లా కమిటీ ఏర్పాటు



యాజమాన్య గురుకుల ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్జీటీఏ ప్రధాన ధ్యేయం

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి) :** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్ (పీఆర్జీటీఏ) ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలోని మైనారిటీ,బీసీ,ఎస్సీ,ఎస్టీ, జనరల్ గురుకుల సొసైటీలకు చెందిన ఉపాధ్యాయులతో జిల్లా కమిటీ నిర్మాణ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు,హక్కులు, సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా 30 మంది సభ్యులతో పీఆర్జీటీఏ నిజామాబాద్ జిల్లా నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. నూతన కమిటీకి అధ్యక్షులుగా సూర్యకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పాపయ్య, ఉపాధ్యక్షులుగా హనుమన్లు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్, కార్యదర్శిగా నర్సయ్యలు ఎన్నికయ్యారు. ఇతర సభ్యులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని అన్ని యాజమాన్య గురుకులాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. వివిధ గురుకుల సొసైటీల ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ వారి హక్కులు సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం పీఆర్జీటీఏ ఆధ్వర్యంలో నిరంతరం పని చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పీఆర్జీటీఏ?రాష్ట్ర అధ్యక్షులు వేమిరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూఅన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం?నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గురుకుల వ్యవస్థలో పరిపాలనా సమన్వయం మరింత మెరుగుపడేందుకు ఉమ్మడి గురుకులాల కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు, 010 పద్దు ద్వారా జీతాల చెల్లింపు, గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల జారీ, కేర్‌టేకర్ల నియామకం, గురుకుల ఉపాధ్యాయుల ఆత్మగౌరవం, సాధికారత వంటి ప్రధాన అంశాలపై సంఘం తన కార్యాచరణను కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. మరింత బలోపేతంగా పీఆర్జీటీఏ కార్యకలాపాలు జిల్లా నూతన కమిటీ ఏర్పాటుతో జిల్లాలోని అన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ వారి సమస్యలను సమర్థవంతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు పీఆర్జీటీఏమరింత బలోపేతంగా పనిచేస్తుందని రాష్ట్ర నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్జీటీఏ రాష్ట్ర నాయకులు గుర్రం రమేష్ గౌడ్, డాక్టర్ నిర్మలానందం, గంగాధర్, ఉప్పు అశోక్, సంజీవరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శారద గ్రూప్ మహిళల వ్యక్తిగత వివరాలపై చర్యలకు వినతి



**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 2** ముప్కాల్ గ్రామానికి చెందిన శారద గ్రూప్ మహిళా సంఘం సభ్యుల వ్యక్తిగత, బ్యాంకు ఖాతా, ఆధార్ వివరాలను అనధికార వ్యక్తులకు అందించడంపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సంఘ సభ్యులు స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శారద గ్రూప్ సభ్యురాలు బి. సువర్ణ మాట్లాడుతూ తమ సంఘానికి సంబంధించిన వ్యక్తిగత, బ్యాంకు, ఆధార్ వివరాలను అనధికార వ్యక్తులకు అందించాలనీ మహిళా సమాఖ్య ఏపీఎం ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. సభ్యుల వ్యక్తిగత సమాచారం మూడో వ్యక్తుల చేతికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో శారద గ్రూప్ సభ్యులు జి. పద్మ, సిహెచ్. రాధ, జె. రమ, బి. లక్ష్మి, ఎస్. విజయ, ఎన్. కవిత, టి. సంగీత, బి. రసిల తదితరులు పాల్గొన్నారు

## నాగంపేట్‌లో గాంధీ జయంతి, గ్రామసభ

**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 2** ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సర్పంచ్ దాసరి గంగాధర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో ఉపాధి హామీ పథకానికి సంబంధించిన భవిష్యత్ పనులను గుర్తించి, వాటి వివరాలను గ్రామస్థులకు చదివి వినిపించారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి జాబ్‌కార్డుకు 125 పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని గ్రామసభలో పేర్కొన్నారు. అలాగే ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్‌లో ఏర్పడే వాతావరణ పరిస్థితులు, ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంతంగి మదన్, పంచాయతీ కార్యదర్శి మంచిర్యాల కవిత, వార్డు సభ్యులు గొల్ల ముత్తన్న, పిండి సాయి గణేష్, రాజు భాయ్, క్షేత్ర సహాయకుడు గంగాధర్, మహిళా సంఘం సీఏ వనిత, అంగన్‌వాడీ టీచర్ విజయకళ, ఆశా కార్యకర్తలు వనిత, సులోచనతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తప్పదు

**. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి) :** దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయులు మీడియా పరిశ్రమకు సంబంధించిన కీలకమైన, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించా లని టి యు డబ్ల్యు జె జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ మాట్లాడుతూ ఐజెయు పిలుపు మేరకు దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా నిరసన తెలుపుతున్నామని అన్నారు. ముఖ్యంగా దేశ స్థాయిలో సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. రెండవ పత్రికా కమిషన్‌ను 1978లో నియమించగా,అది 1982లో తన నివేదికను సమర్పించింది. గత నాలుగు దశాబ్దాలుగా,24/7 ప్రసార నెట్‌వర్క్‌లు, డిజిటల్ వార్తా వేదికలు, ప్రజా చర్చలను తీవ్రంగా ప్రభావితం చేసే సోషల్ మీడియా వ్యవస్థల ఆవిర్భావంతో భారత మీడియా రంగం అపూర్వమైన పరివర్తనకు లోనైంది. పాత్రికేయులు, మీడియా సంస్థల భద్రత కోసం ఒక ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. పని చేసే పాత్రికేయుల కోసం చట్టబద్ధమైన రక్షణల పునరుద్ధరణ,పరిరక్షణ చట్టం చేయాలి. మీడియా ఉద్యోగుల కోసం కొత్త వేతన మండలి ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ళు, ఇళ్లస్థలాల సమస్య పరిష్కరించాల ని, ఉద్యోగులకు ఇచ్చిన విధంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని, జర్నలిస్టులపై నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తగిన చట్టం తీసుకు రావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి అరవింద్ బాలాజీ,కోశాధికారి సిరిగాద ప్రసాద్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొబ్బిలి నర్సయ్య,జాతీయ కౌన్సిల్ సభ్యులు గంగాదాస్,సోషల్ మీడియా సభ్యులు దేవీదాస్,జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజ్, సాయిరాం, మురళి, ఆర్మూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంగామోహన్, డిచ్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి,బోధన్ డివిజన్ ఇంచార్జ్ గంగులు, తదితరులు పాల్గొన్నారు.




# గాంధీ . . . శాస్త్రీ లను స్మరించుకున్న కాంగ్రెస్ శ్రేణులు

**డీసీసీ అధ్వర్యంలో గాంధీ, శాస్త్రీ జయంతి వేడుకలు**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి) :** జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి , లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్ నందు వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం తిలక్ గార్డెన్ వద్ద గల లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహానికి,గాంధీ చౌక్ వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి, నగర అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ లు మాట్లాడుతూ బ్రిటిష్ వారు భారతదేశాన్ని సుమారు 200 సంవత్సరాలు పరిపాలించారని,వారి పరిపాలనలో భారతదేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని దేశానికి స్వాతంత్రం అవసరమని మహాత్మా గాంధీ గారు శాంతి మార్గంలో దేశ ప్రజలను ఐక్యమత్యం చేసి స్వాతంత్ర ఉద్యమం వైపు ముందుకు నడిపారని, దేశానికి స్వాతంత్రం రావడంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంతో కీలకమైంది అని అన్నారు. రెండో ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి దేశాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళుతూ జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని అందించడం జరిగిందని,అదేవిధంగా ఇందిరాగాంధీ గరీబీ హఠాత్ నిదానంతో పేదవారికి కూడు గుడ్డ ఇల్లు అందించాలని లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అదే లక్ష్యంతో ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నారని,దేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు కేవలం 20 ఇండ్లకే ఉన్న కరెంటును కాంగ్రెస్ పార్టీ దేశంలో ప్రతి ఇంటికి కరెంటును అందించిందని,అందులో భాగంగా రేవంత్ రెడ్డి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారని,నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి సన్న బియ్యం అందిస్తున్నారని,మహిళల కొరకు ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్నా మని,పేదవారి ఆరోగ్యం కొరకు పది లక్షల వరకు ఆరోగ్యశ్రీ అందిస్తున్నా మని,జై కిసాన్ నినాదం లో భాగంగా రైతుల కొరకు రుణమాఫీ చేయడం జరిగిందని సన్నవడ్లకు భువన అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి నాయకులు గాంధీ కీర్తిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని గాంధీ దేశానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు వెళుతుంది అని,రాబోయే రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించి దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ గారిని చేస్తామని,దేశాన్ని గాంధీ కలలుగన్న విధంగా అభివృద్ధి చేస్తూ ముందుకు వెళతామని మరొకసారి మహాత్మా గాంధీ కి లాల్ బహదూర్ శాస్త్రి కి జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హాందాన్,రాష్ట్ర కల్లుగీత కార్మిక చైర్మన్ శేఖర్ గౌడ్,మేయర్ ఉమారాణి, పిసిసి జెనరల్ సెక్రటరీ రామ్ భూపాల్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత్ ,నూడ చైర్మన్ కేశ వేణు,ఎఐసిసి పరిశీలకులు కాపుకర్ గన్ రాజ్,డిసిసి కోశాధికారి భక్తవత్సలం, ఉపాధ్యక్షులు కౌడపు శరత్ కుమార్,గాదరి గోపి,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్, ఎస్టీ సెల్అధ్యక్షులు యాదగిరి,ఉపాధ్యక్షులు గోపి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్,మహిళ అధ్యక్షురాలు రేవతి,కార్పొరేటర్లు గంగాధర్,మనోహర్,ప్రవీణ్ యాదవ్, అదేవిధంగా బంటు బలరాం, వహీద్,లవంగ ప్రమోద్,ఉష,చంద్రకళ,మలైకా,సుజాత,అపర్ణ,స్వప్న,అదే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ సంఘాల నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి) :** రెండు డీఏ, విడుదల కోసం కేబినెట్ ఆమోదం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్, టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేనికి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ లోని కేంద్ర టీఎన్జీవో కార్యాలయం వద్ద ఎంప్లాయిస్ జేఏసీ, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి శేఖర్ నేతికుంటలు మాట్లాడుతూ ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన పెండింగ్ డీఏల విడుదల కోసం గురువారం క్యాబినెట్ లో రాష్ట్ర ప్రభుత్వం రెండు డీఏలను విడుదల చేస్తూ తీర్మానం చేసేందుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్,రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి, సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. మిగతా పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు, ప్రధానంగా పీఆర్సీ రిపోర్టును తెప్పించుకొని 51% ఫిట్మెంట్ తో నూతన పేస్కే ల్ అమలు చేయాలని, మిగిలిన పెండింగ్ డీఏల విడుదల చేయాలని, పెండింగ్ బిల్లుల కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగ, పెన్షనర్లకు స్వాంతన చేకూర్చే విధంగా బిల్లులు అన్ని మంజూరు చేయాలని, సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం అమలు కోసం చర్యలు తీసుకోవాలని, హెల్త్ కార్డుల అమలులో తలెత్తుతున్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని, అలాగే ప్రభుత్వం మీద ఎలాంటి ఆర్థిక భారం పడని, ఆర్థికేతర సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించు టకు కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఉద్యోగ సంఘాల జేఏసీకి ఇచ్చిన హామీ మేరకు రెండు డీఏలను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి టిఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన మరొకసారి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# పెన్షన్ సాధించే వరకు పోరాటం

**ఐసీఈయూ నేత డీఎస్ రఘు**




**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి) :** ఎల్ఐసి 1996 బ్యాచ్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం సాధించే వరకు ఐసీఈయూ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఐసీఈయూ సికింద్రాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి డీఎస్ రఘు స్పష్టం చేశారు. ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ బ్రాంచీల సంయుక్త సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. బ్యాచ్ ఉద్యోగులకు పెన్షన్ సాధించేందుకు యూనియన్ తన వంతు కృషిని కొనసాగిస్తుందని, ఈ అంశంలో ఉద్యోగులంతా ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. పెన్షన్ అంశాన్ని కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ యూనియన్‌లో అంతర్గత విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. ఉద్యోగులు ఇలాంటి కుట్రపూరిత ప్రచారాలను నమ్మకుండా వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. ఐక్యతే యూనియన్‌కు ప్రధాన బలమని, సభ్యులందరూ సమానమేనని ఆయన పేర్కొన్నారు. కులాలు, మతాల పేరుతో ఎల్ఐసి ఉద్యోగుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని డీఎస్ రఘు పిలుపునిచ్చా రు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం ఐసీఈయూ ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహించిందని, ఆ పోరాటాలు, విలువలు, త్యాగాల పునాదులపైనే యూనియన్ నిర్మితమైందని ఆయన తెలిపారు. గొప్ప చరిత్ర, పోరాట వారసత్వం కలిగిన యూనియన్‌పై ఎవరైనా నిందలు వేస్తే సభ్యులు వాస్తవాలను ప్రజలకు తెలియజేసి వాటిని తిప్పికొట్టాలని ఆయన సూచించారు. యూనియన్ ను బలహీనపరిచే ప్రయత్నాలకు ఉద్యోగులు దూరంగా ఉండాలని, పరస్పర సహకారం, ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ముఖ్యంగా 1996 బ్యాచ్ ఉద్యోగుల పెన్షన్ సమస్యను పరిష్కరించే దిశగా పోరాటాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు గుణశేఖర్ శివరాం మాట్లాడుతూ ఉద్యోగుల పెన్షన్ విషయమై అన్ని అవకాశాలు స్వీకరించి 1996 బ్యాచ్ ఎల్ఐసి ఉద్యోగులకు పెన్షన్ ఇప్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పెన్షన్స్ స్కీమ్ ను ఉపయోగించుకొని ఉద్యోగులను మభ్య పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐక్య పోరాటాల ద్వారానే కార్మిక హక్కులు సాధించబడు తాయని అన్నారు. ఈ సందర్భంగా బ్రాంచీలకు చెందిన ఉద్యోగులు వివిధ ఉద్యోగ సంబంధిత సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై చర్చించి, పరిష్కారానికి యూనియన్ తరఫున కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగులందరూ ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోవ డం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ఐసిఈయు సంయుక్త కార్యదర్శి లు బాలస్వామి రాజేష్ శ్రావణ్, జావీద్ తో పాటు ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ బ్రాంచీలకు చెందిన ఐసీఈయూ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో డిఈవోకు సన్మానం



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ని జిల్లా అధ్యక్షులు జమీలుల్లా, ప్రధాన కార్యదర్శి రమణాచారిలు సన్మానించారు. గురువారం డిఈవోను మర్యాదపూర్వకంగా కలిసి 724 ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రెగ్యులరైజేషన్ చేసినందుకు సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లాలోని ఉన్నత పాఠశాలలో తెలుగు, హిందీ, ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలపై దృష్టి కేంద్రీకరించి వర్క్ అడ్జెస్ట్ మెంట్ కింద సర్దుబాటు చేయాలని సంఘం తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు శ్రీమన్నారాయణ చారి, పెంటా శ్రీనివాస్ తదితరులున్నారు.

# నేటి యువత మహనీయుల మార్గదర్శకంలో నడవాలి



**బీసీటీయూ జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి) :** మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చూపిన మార్గంలో నేటి యువత నడుచుకుని వారి భవిష్యత్తు ను తీర్చిదిద్దుకోవాలన్నారు. దేశ అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందాలంటే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్షి రాఘవాపురం గోపాలకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు కొట్టాల రామకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు మోహన్, గౌరవ సలహాదారులు రమణ స్వామి, సత్యనారాయణ, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ, శాస్త్రి విగ్రహాలకు నివాళ్ళర్పించిన మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల





**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి) :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల గాంధీ చౌక్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ప్రధాని, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా తిలక్ గార్డెన్ చౌరస్తాలోని లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సహనం, సేవా మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఆయన నాయకత్వం భారత చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశం కోసం లాల్ బహదూర్ శాస్త్రి చేసిన సేవలు, ఆయన చూపిన నిజాయితీ, నిరాడంబరత, దేశభక్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. దేశ ప్రజల్లో ఐక్యతా భావాన్ని పెంపొందిస్తూ, దేశ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. జై జవాన్.. జై కిసాన్ అనే నినాదంతో దేశ రక్షణలో సైనికుల పాత్రను, దేశ ఆహార భద్రతలో రైతుల ప్రాధాన్యతను శాస్త్రి చాటి చెప్పారని గణేష్ బిగాల అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, నగర అధ్యక్షులు సిర్ప రాజు, మాజీ నుడా చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, సత్య ప్రకాష్, సుజిత్ సింగ్, జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నల్లవెల్లిలో వికసిత్ భారత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై ప్రత్యేక గ్రామసభ

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) అక్టోబర్. 2** ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామపంచాయతీ పరిధిలో గాంధీ జయంతి సందర్భంగా వికసిత్ భారత్ గ్రామపంచాయతీ ప్రణాళిక రూపొందించేందుకు కంపోజ్ ద్వారా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వీబీజీ రామ్‌జీ ద్వారా నిర్ణయించిన పనుల పట్టికపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.గ్రామంలో ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు ఏర్పాటు చేయడంతో పాటు భూగర్భ జలాలను పెంపొందించే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామసభలో చర్చించారు. అలాగే గ్రామ తాగునీటి వ్యవస్థను సొంత ఆస్తిగా భావించి పరిరక్షించుకోవాలని, నీటిని పొదుపుగా వినియోగించాలని నిర్ణయించారు.తాగునీటి వనరులు,



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తాగునీటి వ్యవస్థను సమర్థంగా నిర్వహించుకోవాలని గ్రామస్థులు ప్రతిజ్ఞ చేశారు. ముఖ్యంగా ప్రతి ఇంటికి ప్రతిరోజూ సురక్షితమైన తాగునీరు అందేలా తమ వంతు సహకారం అందిస్తామని



గ్రామ సర్పంచ్ కన్నె రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు

**నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండల్ మెంట్రా జ్ పల్లి గ్రామంలో**



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ప్రవళిక వినోద్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన దేశానికి చేసిన సేవలను, అహింసా సిద్ధాంతాన్ని, సత్యాగ్రహ మార్గాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో ఐక్యత, శాంతి, స్వచ్ఛతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సురేష్ కుమార్ విడిసి అధ్యక్షులు లింగం వార్డ్ సభ్యులు అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎం ఆశ వర్కర్లు గ్రామ సిబ్బంది తదితరులు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ శాఖ మర్కట్ కమిటి ఏఎంసీ చైర్మన్ నాగేశ్వరరావు కీ 1.వ. వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి ఆయనను శాలువాతో సన్మానించరు..



**ప్రజా జ్యోతి బోధన్ అక్టోబర్ 2..** బోధన్ మండలం పెంటఖుర్ద్ గ్రామంలో పుట్టి పెరిగిన దేవ భక్తునీ నాగేశ్వరావు గారికి మార్కెట్ కమిటీ ఏఎంసీ చైర్మన్ గా నియమించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఒక పల్లెటూర్లో పుట్టిన తెలంగాణ బిడ్డ మొదటిసారి గ్రామ సర్పంచ్ గా మరియు బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేసిన ఆయనకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆయన చేసిన పనులను గుర్తించి ఆయనకు మార్కెట్ కమిటీ ఏఎంసి.చైర్మన్ గా నియమించడం చాలా సంతోషంగా ఉందని అలాగే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. బోధన్ ఆచన్ పల్లి ఒకటో వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి వజ్రాల రామకృష్ణారెడ్డి అభిలాష్ మానుకొండ శ్రీకాంత్ రెడ్డి బలరాం రెడ్డి వాసు వీరందరూ కలిసి బోధన్ నూతన మార్కెట్ కమిటీ ఏఎంసి. చైర్మన్ నాగేశ్వరరావు గారిని సన్మానించడం జరిగింది

## గూడెంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు..**

**వి.బి.జి.ఆర్.ఎం గ్రామసభ నిర్వహణ**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామంలోని గాంధీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ



సభ్యులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను, ఆయన చూపిన అహింసా మార్గాన్ని స్మరించుకున్నారు.అనంతరం గ్రామంలో వి.బి.జి.ఆర్.ఎం (విలేజ్ బేస్డ్ గ్రీన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్) కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, నీటి సంరక్షణ, పచ్చదనం పెంపు, గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామసభలో చర్చించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామసభకు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగీత, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు హాజరయ్యారు.

## డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు ఒక్క రూపాయి ఇవ్వొద్దు... దళారులను నమ్మి మోసపోవద్దు...



**ప్రజా జ్యోతి బోధన్ అక్టోబర్ 2..**బోధన్ పట్టణంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ అంకుదాము, జిల్లా నాయకులు పాషా మొహీనుద్దీన్, ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఇమ్రాన్ మాట్లాడుతూ బోధన్‌లో అర్హులైన నిరాశ్రయులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ ప్రధాన సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల, సూచనల మేరకు ఆర్డీవో విజయకుమారి, అధికారుల ఆధ్వర్యంలో రిజర్వేషన్ల ప్రకారం లక్కీ డ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు దళారులను నమ్మి ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నిరాశ్రయులకు బదులు గృహస్థులకు ఇళ్లు కేటాయించినట్లు అనుమానం ఉంటే ఫిర్యాదు చేస్తే విచారణ చేపడతామని తెలిపారు. కేటాయించిన ఇళ్లను ఇతరులకు అద్దెకు ఇవ్వడం, విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే ఆరు నెలల అనంతరం పరిశీలించి పట్టా రద్దు చేసి మరో అర్హుడికి కేటాయిస్తూ అధికారులు చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఏఎంసీ చైర్మన్గా దేవ భక్తుని నాగేశ్వరరావు..



**ప్రజా జ్యోతి బోధన్ అక్టోబర్ 2...** బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏఎంసీ చైర్మన్గా దేవా భక్తునీ నాగేశ్వరరావు గారిని నియమిస్తూ నూతన పాలకవర్గాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.?ఏఎంసీ ఛైర్మన్‌గా బోధన్ మండలం పెంటాకుర్దు క్యాంప్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవభక్తుని నాగేశ్వరరావును నియమించారు. వైస్ ఛైర్మన్‌గా వై.నరేందర్‌రెడ్డి (సాలూర క్యాంప్) తో పాటు మరో 10 మందిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ?కమిటీ సభ్యులు వీరే:ఎంబా మోహన్, అసని నరేందర్, షేక్ మోహినోద్దీన్, జాదవ్ గణేశ్, బదూరి క్రిష్టారెడ్డి, అడప బొర్ర పల్లెన్న, గంటే లక్ష్మణ్, నాయిడి పోతన్న, తోకల చిన్నసాయన్న, షేక్ అహ్మద్‌లను పాలకవర్గ సభ్యులుగా నియమించారు. ?తనను ఛైర్మన్‌గా ఎంపిక చేసినందుకుగాను నూతన కమిటీ సభ్యులతో కలిసి ప్రభుత్వ సలహాదారు పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డికి నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి.

**మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలు.**

**లచ్చావార్ సుహాసినినితిన్.**

**రెంజల్ అక్టోబర్ 02( ప్రజా జ్యోతి)** : రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గాంధీ జయంతి సందర్భంగా విబి జి రామ్ జి ప్లానింగ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి, నీటి సంరక్షణ పనులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుహాసినినితిన్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి వార్డుకు మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊర కుంటల అభివృద్ధి, బోరు బావుల రీచార్జ్ వంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే నీటి సంరక్షణ పనులు గ్రామానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.
విబి జి రామ్ జి కార్యక్రమం పేద ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి అండగా నిలుస్తుందని సర్పంచ్ పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గ్రామ కార్యదర్శి ద్వారా నమోదు చేసి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే గ్రామంలో కుక్కలా బెడదా, నివారణ మరియు గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డి, వార్డుమెంబర్స్ దెబ్బడ రాజు, గంగాధర్, అశోక్, సాబీత్, మాజీ సర్పంచ్ జావిదోద్దిన్, గ్రామ కమిటీ అధ్యక్షులు కంతం గంగారాం, ఆశవర్కర్లు, ఐకేపీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** : సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా ఇందూర్ అర్బన్ నియోజకవర్గంలో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని ఎన్జీవో కాలనీ చౌరస్తాలోని రైతుబజార్ వద్ద స్వచ్ఛ భారత్ నిర్వహించి రోడ్లను ఊడ్చారు. ఈ సందర్భంగా బల్దియాలో పని చేస్తున్న సానిటరి జవాన్లతో పాటు పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానించారు. నిజామాబాద్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పోతుల పురుషోత్తం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి శివప్రసాద్, బీజేపీ అధికార ప్రతినిధి, కార్పొరేటర్ గోపిడి స్రవంతిరెడ్డి, ఫ్లోర్ లీడర్ దుంపల జ్యోతి, బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## గాంధీ మార్గంలో పోరాటతాం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చెలిమెల నర్యయ్య**



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) అక్టోబర్ 2** ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ గాంధీ మార్గంలో పోరాడుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చెలిమేల నర్యయ్య తెలిపారు గాంధీ జయంతిని పురస్కరించుకొని నేటి నుండి వారం రోజులపాటు కాంగ్రెస్ పార్టీ సేవ్ డెమోక్రసీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు మండల కేంద్రంలో శుక్రవారం రోజు మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు అనంతరం నర్యయ్య మాట్లాడుతు కేంద్రంలోని అధికార పార్టీ నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు కేంద్ర ఎన్నికల సంఘం సర్ పేరుతో ఓట్లను తొలగిస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని ఆయన ఆరోపించారు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ మహాత్మాగాంధీ మార్గాన్ని అనుసరిస్తుందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం మల్లికార్జున కార్గే రాహుల్ గాంధీ మహా నాయకుల పిలుపుమేరకు వారం రోజులపాటు నిర్వహించే సేవ్ డెమోక్రసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్ నాయకులు చక్రపాణి హమీద్ సురేందర్ గౌడ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) అక్టోబర్ 2:** డిచ్‌పల్లి మండలం దూస్‌గాం గ్రామంలో విడిసి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ బొల్లారం జనార్ధన్, గ్రామ సర్పంచ్ ముల్కా సువర్ణ వెంకట్, ఉప సర్పంచ్ కొండ మురళి, పంచాయతీ కార్యదర్శి గంగాధర్‌తో పాటు విడిసి సభ్యులు కొండా సత్యం,గుర్రపు గంగాధర్, గొల్ల రాజు, భూషణ్, వడ్ల గంగాధర్, వార్డు మెంబర్లు సుందర్, రేంజర్ల దాసు, ఆనంద్, రామరాజు, నరసింమారెడ్డి, దుర్గేష్ పాల్గొన్నారు.

## తిర్మన్‌పల్లిలో వికసిత్ భారత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై ప్రత్యేక గ్రామసభ





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) అక్టోబర్. 2** ఇందల్వాయి మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గాంధీ జయంతి సందర్భంగా వికసిత్ భారత్ గ్రామపంచాయతీ ప్రణాళిక రూపొందించేందుకు కంపోజ్ ద్వారా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వీబీజీ రామ్‌జీ ద్వారా నిర్ణయించిన పనుల పట్టికపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.గ్రామంలో ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు ఏర్పాటు చేయడంతో పాటు భూగర్భ జలాలను పెంపొందించే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామసభలో చర్చించారు. అలాగే గ్రామ తాగునీటి వ్యవస్థను సొంత ఆస్తిగా భావించి పరిరక్షించుకోవాలని, నీటిని పొదుపుగా వినియోగించాలని నిర్ణయించారు.తాగునీటి వనరులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తాగునీటి వ్యవస్థను సమర్థంగా నిర్వహించుకోవాలని గ్రామస్థులు ప్రతిజ్ఞ చేశారు. ముఖ్యంగా ప్రతి ఇంటికి ప్రతిరోజూ సురక్షితమైన తాగునీరు అందేలా తమ వంతు సహకారం అందిస్తామని గ్రామ సర్పంచ్ చింతల కిషన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీనివాస్ సార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభ ఉపసర్పంచ్ రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలకృష్ణ, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంక్వయిరీని నీరుగార్చేందుకే చైర్మన్ ఆశిస్తున్నారన్న ఆరోపణలను ఖండించిన సోమశేఖర రావు.

రెగ్యులేటరీ అథారిటీ నిబంధనల ప్రకారమే సొసైటీలో ఖర్చులు జరిగాయి.
ఎత్తొండ సొసైటీలో రూ.1.03 కోట్ల ఖర్చుల ఆరోపణలపై వివరణ.
తనపై 51 ఎంక్వయిరీ రాజకీయ ప్రేరేపితమేనన్న సోమశేఖర రావు.
సివిల్ సప్లై ధాన్యం కొనుగోళ్లలో అవినీతి జరిగిందని ఆధారాలు చూపిస్తే సమాధానం ఇస్తానని స్పష్టం.
: రైతుల అభిప్రాయాన్ని పోచారం శ్రీనివాస్ రెడ్డి గౌరవించాలని విజ్ఞప్తి.

**కోటగిరి, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి.** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం ఎత్తొండ క్యాంప్‌లో ఎత్తొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి సంబంధించిన వ్యవహారాలపై ఇటీవల వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పలు అంశంపై గురువారం పలువురు రైతులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సోమశేఖర రావు, రాజు దేశాయ్‌తో పాటు పలువురు రైతులు మాట్లాడుతూ. సొమశేఖర రావుపై ఆరోపణలు చేస్తున్న వ్యక్తి సొసైటీ పాలకవర్గ సభ్యుడు కాకపోయినప్పటికీ సొసైటీ నిధులతో గోవా పర్యటనకు ఎలా వెళ్లారో ముందుగా ఆయన స్పష్టత ఇవ్వాలని రైతులు ప్రశ్నించారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా ధాన్యం ధరలు తక్కువగా ఉన్న సమయంలో ఎగుమతులపై ఉన్న ఆంక్షలను తొలగించేందు కు ఢిల్లీ వెళ్లి కేంద్రస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులను కలిసినట్లు సోమశేఖర రావు వివరించినట్లు తెలిపారు. ఆ పర్యటనలకు సంబంధించిన విమాన ప్రయాణ ఖర్చులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సొసైటీ, రైతుల అవసరాల కోసమే జరిగాయని. అందుకు మహాజన సభ ఆమోదంతోనే ఖర్చులను నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారని తెలిపారు. సొసైటీ వందల కోట్ల రూపాయల టర్నోవర్ కలిగిన సంస్థగా ఉన్నందున అవసరాల మేరకు వాహనం, ఐఫోన్ తదితర సౌకర్యాలను వినియోగించామని. అవి వ్యక్తిగత అవసరాల కోసం కాదని సోమశేఖర రావు స్పష్టం చేసినట్లు తెలిపారు. సభ్యుల నిర్ణయం మేరకు సొసైటీ అవసరాల కోసం చేసిన ఖర్చుల వివరాలను మహాజన సభ ముందు వెల్లడించినట్లు చెప్పారు. హమాలీ, విద్యుత్ బిల్లులు, రవాణా, పెట్రోల్ తదితర ఖర్చుల పేరుతో సుమారు రూ.1.03 కోట్ల మేర ఆరోపణలు చేయడం రాజకీయ ప్రేరేపితమని సోమశేఖర రావు పేర్కొన్నట్లు తెలిపారు. సివిల్ సప్లై ధాన్యం కొనుగోళ్ల వ్యవహారంలో ఎలాంటి అవినీతి జరగలేదని. ఆరోపణలకు ఆధారాలు ఉంటే వాటిని చూపించాలని వాటిపై సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేసినట్లు తెలిపారు. 51 ఎంక్వ యిరీ రాజకీయ ప్రేరేపితమని ఆరోపణ తనపై నిర్వహించిన 51 ఎంక్వయిరీ కూడా రాజకీయ ప్రేరేపితంగానే జరిగిందని సోమశేఖర రావు ఆరోపించినట్లు రైతులు తెలిపారు. తమ పాలకవర్గం ఇచ్చిన వాంగ్మూలాలను పూర్తిస్థాయిలో పరిగ ణనలోకి తీసుకోలేదని ఆయన పేర్కొన్నట్లు చెప్పారు. ఈ వ్యవహారంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించి స్టే పొందినట్లు వివరించారు. సొసైటీ నిధుల నుంచి న్యాయవాదులకు రూ. 40 లక్షలు ఖర్చు చేశారన్న ఆరోపణలు కూడాఅవాస్తవమని సోమశేఖర రావు పేర్కొన్నట్లు తెలిపారు. తొమ్మిది రిట్ పిటిషన్లకు సంబంధించిన న్యాయ ఖర్చులను తానే వ్యక్తిగతంగా భరించానని. సొసైటీ నిధుల నుంచి ఒక్క రూపాయి కూడా వినియోగించలేదని స్పష్టం చేసినట్లు చెప్పారు. 2019-2023 మధ్యకాలానికి సంబంధించిన ఆడిట్ నివేదికల్లో వ్యత్యాసాలు ఉన్నాయని. వాటిపై కూడా సమగ్రంగా పరిశీలన జరగాల్సిన అవసరం ఉందని సమావేశంలో రైతులు కోరారు. రైతుల ప్రతిపాదనతోనే చైర్మన్ పదవికి పేరు సొసైటీ చైర్మన్, పాలకవర్గ సభ్యులను నామినేటెడ్ పద్ధతిలో ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సంఘం పరిధిలోని ఐదు గ్రామాల రైతులు సోమశేఖర రావు పేరును స్వచ్ఛందంగా ప్రతిపాదించారని రైతులు తెలిపారు. గతంలో ఆయన సొసైటీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ రైతులే ఆయన పేరును ముందుకు తీసుకొచ్చారని పేర్కొన్నారు. సోమశేఖర రావు చైర్మన్ పదవి కోరుతున్నది 51 ఎంక్వయిరీని ప్రభావితం చేయడానికేననే ఆరోపణలను వారు ఖండించారు. రైతుల అభిమానం, ఆయన అనుభవం, గతంలో చేసిన సేవలను దృష్టిలో ఉంచుకుని చైర్మన్ పదవికి ఆయన పేరును ప్రతిపాదిస్తున్న ట్లు స్పష్టం చేశారు. 1995కు ముందు సొసైటీ పరిస్థితి ఆ తర్వాత సోమశేఖర రావు హయాంలో జరిగిన అభివృద్ధి గురించి ఐదు గ్రామాల రైతులకు తెలుసని వారు పేర్కొన్నా రు. రాజకీయ కక్షల కారణంగా సొసైటీ వ్యవహారాలను వివాదాస్పదం చేయవద్దని కోరారు. 200 మంది రైతులు పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. సొసైటీ అభివృద్ధి కోసం సోమశేఖర రావును చైర్మన్‌గా నియమించాలని కోరుతూ సుమారు 200 మంది రైతులు పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని వారు గుర్తుచేశారు. రైతుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని కోరారు. సోమశేఖర రావుపై విద్యుత్ బిల్లులు, హమాలీ చార్జీలు, రిటైర్డ్ ఉద్యోగులకు జీతాలు తదితర అంశాలకు



సంబంధించి సుమారు రూ.92 లక్షల ఆరోపణలు ఉన్నాయని చెబుతున్నారని అయితే ఈ అంశాలపై ఆయనతో ముఖాముఖిగా చర్చించే అవకాశం కల్పించాలని గతంలో కోరినా ఇప్పటివరకు అవకాశం లభించలేదని రైతులు పేర్కొన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించడం, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాటాలు సక్రమంగా నిర్వహించడం, రుణాల ప్రక్రియను సజావుగా కొనసాగించడం వంటి అంశాల్లో సోమశేఖర రావు పనిచేశారని వారు తెలిపారు. పాత కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి అధిష్ఠానం నిర్ణయం మేరకు పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేసిన పాత కార్యకర్తలను గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో పలువురు కోరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాత కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వడం అవసరమని పేర్కొన్నారు. రాజకీయ కక్షల కారణంగా ఐదు గ్రామాల రైతులకు అన్యాయం జరిగితే రైతుల తరఫున తీవ్రంగా ప్రతిఘటిస్తామని వారు పేర్కొన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి రైతుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఆరోపణలకు ఆధారాలు చూపించాలని డిమాండ్. తన పదవీకాలంలో ఎలాంటి అవినీతి జరగలేదని సోమశేఖర రావు స్పష్టం చేసినట్లు రైతులు తెలిపారు. సొసైటీ అభివృద్ధి కోసం పనిచేసిన వ్యక్తిపై ఆరోపణలు చేయడం కంటే, సంబంధిత ఆరోపణలకు ఆధారాలను బయటపెట్టి వాస్తవాలను రైతుల ముందు ఉంచాలని వారు కోరారు. ఐదు గ్రామాల రైతులు, సంఘ సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సొసైటీ చైర్మన్ ఎంపికపై నిర్ణయం తీసుకోవాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాజు దేశాయ్, బర్ల గోవిందు, శంకూర్ శంకర్, దశరథ్, శంకర్, బర్ల హనుమంతు, గంగుల స్వామి, అరుణ్ కుమార్, రమేష్, సూరిబాబు, మిర్జాపూర్ సాయన్న, దాదు, మునవర్, కిష్టయ్య, రాజేష్ కన్నా, శ్రీనివాస్, నిజామాబాద్ గంగారం, దండు సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఇంటి దొంగతనం కేసును ఛేదించిన బాన్సువాడ పోలీసులు

రూ.56 లక్షల విలువైన 31.2 తులాల బంగారం, 3 కిలోల వెండి స్వాధీనం
సాంకేతిక ఆధారాలతో నిందితుల కదలికలపై నిఘా..
హైదరాబాద్‌కు తరలిస్తుండగా ఇద్దరి అరెస్ట్









**కామారెడ్డి టౌన్ అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి)** బాన్సువాడ పట్టణంలోని గౌలిగూడ కాలనీలో జరిగిన భారీ ఇంటి దొంగతనం కేసును బాన్సువాడ పట్టణ పోలీసులు ఛేదించారు. తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి భారీగా బంగారు, వెండి ఆభరణాలు, నగదు దోచుకెళ్లిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ.56 లక్షల విలువైన 31.2 తులాల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి ఆభరణాలు, రూ.9,700 నగదుతో పాటు నేరానికి ఉపయోగించిన మోటార్‌సైకిల్, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దొంగిలించిన సొత్తును హైదరాబాద్‌లో విక్రయించేందుకు వెళ్తున్న సమయంలో నిందితులను బొగ్గగుడిసె చౌరస్తా సమీపంలో పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఈ కేసు వివరాలను కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ శుక్రవారం వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 27న బాన్సువాడ పట్టణంలోని గౌలిగూడ కాలనీకి చెందిన చింతల భాస్కర్ తన భార్యతో కలిసి మధ్యాహ్నం సుమారు 2.30 గంటలకు ఇంటికి తాళం వేసి కిరాణా దుకాణానికి వెళ్లారు. సాయంత్రం 6.30 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. ఇంటి పై అంతస్తులోని బెడ్‌రూమ్‌లో ఉన్న లాకర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు తెరిచి అందులోని బంగారు, వెండి ఆభరణాలు, నగదు, ఇన్వర్టర్‌ను చోరీ చేసినట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బాన్సువాడ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి పర్యవేక్షణలో బాన్సువాడ టౌన్ ఎస్‌హెచ్‌ఓ టి. శ్రీధర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, బాన్సువాడ ఎస్‌ఐ శిరీషతో పాటు సిబ్బందితో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

**సీసీ కెమెరాలతో నిందితుల కదలికల గుర్తింపు**

పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీతో పాటు ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుల కదలికలను గుర్తించారు. అనంతరం వారిపై నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో అక్టోబర్ 2న అందిన విశ్వసనీయ సమాచారంతో బొగ్గగుడిసె చౌరస్తా సమీపంలో వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, గౌలిగూడ కాలనీలో జరిగిన ఇంటి దొంగతనానికి తామే పాల్పడినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

**పక్కింట్లో నివాసం.. ముందే రెక్కీ**

నిందితుల్లో ఒకరైన దండుగుల మైసయ్య ఏ మణికంఠ బాధితుడి ఇంటి పక్కనే నివాసం ఉండేవాడని పోలీసులు తెలిపారు. దీంతో బాధితుడి కుటుంబ సభ్యుల రాకపోకలు, ఇంటి పరిస్థితులను కొంతకాలంగా గమనిస్తూ వచ్చాడని పేర్కొన్నారు. మైసయ్య, అతని బంధువు దండుగుల ఎల్లయ్య ఏ రాజు కలిసి దొంగతనానికి పథకం రూపొందించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

మైసయ్య గతంలో ఆరు ఇంటి దొంగతనం కేసుల్లో జైలుకు వెళ్లినట్లు, బెయిల్ కోసం అతని భార్య అప్పులు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైందని ఎస్పీ తెలిపారు. ఆ అప్పులు తీర్చేందుకు డబ్బు అవసరం కావడంతో దొంగతనానికి పాల్పడాలని ఇద్దరూ నిర్ణయించుకున్నట్లు చెప్పారు. బాధితుడి ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన నిందితులు ఇదే అదునుగా భావించి తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బంగారం, వెండి ఆభరణాలు, నగదును దోచుకుని మోటార్‌సైకిల్‌పై పరారైనట్లు పోలీసులు తెలిపారు.

**నిందితుల వివరాలు**

ఞా1 దండుగుల మైసయ్య ఏ మణికంఠ, తండ్రి మైసయ్య, వయస్సు 25 సంవత్సరాలు, బాన్సువాడ. ఇతనిపై గతంలో ఆరు ఇంటి దొంగతనం కేసులు నమోదయ్యాయి. వీటిలో బాన్సువాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో నాలుగు, గాంధారి పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఞా2 దండుగుల ఎల్లయ్య ఏ రాజు, తండ్రి భీమయ్య, వయస్సు 20 సంవత్సరాలు, బాన్సువాడ.

**భారీగా సొత్తు స్వాధీనం**

నిందితుల నుంచి 31.2 తులాల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి ఆభరణాలు, రూ.9,700 నగదు, నేరానికి ఉపయోగించిన నవతీశీ ఎఖీ ణవశ్రీబఞవ మోటార్‌సైకిల్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం బిచ్కుంద కోర్టులో హాజరుపరచనున్నట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు.

**పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు**

కేసును ఛేదించడంలో కీలకంగా పనిచేసిన బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి, టౌన్ ఎస్‌హెచ్‌ఓ టి. శ్రీధర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్‌ఐ శిరీష, క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్, కానిస్టేబుళ్లు పృథ్వీకుమార్, పాండురంగ, సుదర్శన్ రావు, రజితతో పాటు సీసీఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మైసయ్య, కానిస్టేబుళ్లు జె. రవి, శ్రీనివాస్, స్వామి చేసిన కృషిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## తడి హిప్పర్గా గ్రామానికి అంగన్వాడీ భవనం మంజూరు చేయాలని వినతి పత్రము



**మద్నూర్ అక్టోబర్ 02: (ప్రజా జ్యోతి )** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల పరిధిలోని తడి హిప్పర్గా గ్రామ పంచాయతీలో అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు మంజూరు చేయాలని కోరుతూ గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు అధికారులకు వినతి చేశారు. గ్రామంలోని రెండు అంగన్‌వాడీ సెంటర్లకు (సెంటర్ 1, సెంటర్ 2) సొంత భవనాలు లేకపోవడం వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ కేంద్రాలు అద్దె ఇళ్లలో, తాత్కాలిక వసతులలో నడుస్తుండటం వల్ల చిన్న పిల్లలకు సరైన సదుపాయాలు కరువయ్యాయి. వర్షాకాలంలోనూ, ఎండ తీవ్రతకు లబ్ధిదారులు, కేంద్రం నిర్వాహకులు అవస్థలు పడుతున్నారు. సొంత భవనం లేకపోవడం వల్ల ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు, పోషకాహార ప్రయోజనాలు లబ్ధిదారులకు సకాలంలో చేరడం లేదని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తడి హిప్పర్గా గ్రామానికి కొత్త అంగన్‌వాడీ భవనాలను మంజూరు చేసి, యుద్ధప్రాతిపదికన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె, ఉప సర్పంచ్ అంజలి ప్రలాద్ సూర్యవంశీ, పంచాయతీ కార్యదర్శి జ్యోతి జాదవ్, వి వో ఏ భీంరావు వాగమరే, ప్రెస్ రిపోర్టర్ కంబ్లె మధుకర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తడి హిప్పర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక గ్రామసభ



**మద్నూర్ , అక్టోబర్ 02: (ప్రజాజ్యోతి )** గాంధీ జయంతిని పురస్కరించుకుని తడి హిప్పర్గ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె. అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. గ్రామంలోని మురుగుకాలువల నిర్మాణం, పరిసరాల పరిశుభ్రత, వీధి విద్యుత్ దీపాల ఏర్పాటు, మంచినీటి కుళాయిల ఏర్పాటు తదితర అంశాలపై గ్రామసభలో చర్చించి పలు తీర్మానాలు చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పనులను వేగవంతం చేయాలని సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంజలి ప్రలాద్ సూర్యవంశీ. పంచాయతీ కార్యదర్శి జ్యోతి జాదవ్ , వి వో ఏ భీంరావు. అంగన్వాడీ టీచర్. ఆశా వర్కర్. పాలకవర్గ వార్డ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల సమాఖ్య సభ్యులకు గ్రేడింగ్ చేయడం పై శిక్షణ..



**మద్నూర్ అక్టోబర్ 02:(ప్రజా జ్యోతి** )ఈరోజు మద్నూర్ మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘాల పాలక వర్గ సభ్యులకు ఒకరోజు శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని ఐకేపీ ఏపియం జగదీష్ కుమార్ చెప్పారు. ఇట్టి శిక్షణకు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లు శృతి మరియు శారద శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో... సంఘాల గ్రేడింగ్ చేసే విధానం పైన ఉండే ఏడు రకాల కొలమానాలు (పారామీటర్) గురించి వివరించడం జరిగింది. సంఘాల సమావేశాల నిర్వహణ, సభ్యుల హాజరు, తప్పనిసరి పొదుపులు, ఆన్లైన్ లావాదేవీలు, సభ్యుల రుణం చెల్లింపులు, బ్యాంకులకు మరియు స్త్రీ నిధి సంస్థలకు చేసే చెల్లింపులు మొదలగు అంశాలలో మార్కులు కేటాయించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ మార్కుల ఆధారంగానే... ఞా గ్రేడ్, దీ గ్రేడ్ మరియు జ గ్రేడ్ లు గా సంఘాలు, గ్రామ సంఘాలు మండల సమాఖ్య లను కొలవడం జరుగుతుంది. వీటి ఆధారంగానే నిధులు మంజూరు అవుతాయి అని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు హసీనా బీ, కార్యదర్శి ప్రేమల మరియు కోశాధికారి అనీషా తో పాటు వివిధ గ్రామ సంఘాల అధ్యక్షురాళ్ళు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను ఆచరించాలి

సత్యం, అహింస మార్గంలో నడవడమే మహాత్ముడికి నిజమైన నివాళి



**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)**మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గర్గుల్ గ్రామంలో ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జాతిపితకు ఘన నివాళులు తెలిపారు. దేశ స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మా గాంధీ చేసిన పోరాటాన్ని, ఆయన చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. మహాత్మా గాంధీ ప్రజలను ఏకం చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహింసా మార్గంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. సత్యాగ్రహం, స్వదేశీ, స్వావలంబన, గ్రామ స్వరాజ్యం వంటి భావాలకు ఆయన ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. సామాన్య ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములను చేసి దేశ స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిశను చూపించారు. గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాధాన్యమైనవని, ప్రజలందరూ పరస్పరం సహకరించుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత, సామాజిక ఐక్యత, ప్రజా భాగస్వామ్యం పెంపొందించుకోవడం ద్వారా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వి.బి.జి. రామ్ గ్రామసభ నిర్వహించి గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై చర్చించారు. గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్, ఉప సర్పంచ్ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి శోభ, పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. డీసీసీ సెక్రెటరీ రవితేజ గౌడ్, శంకర్ గౌడ్, కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967

# గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మహాత్ముడి ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం

సత్యం, అహింస, సేవా మార్గాల్లో ప్రజా సేవ సాగించాలని పిలుపు

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి)** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఎంపీడీవో బక్కూరి హెప్జిబా రాణితో పాటు కార్యాలయ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనియాడారు.

**సత్యం.. అహింస.. గాంధీజీ సిద్ధాంతాలు**

మహాత్మా గాంధీ భారత స్వాతంత్ర్య ఉద్యమానికి అహింస, సత్యాగ్రహం అనే శక్తివంతమైన మార్గాలను అందించారు. సాధారణ ప్రజలను స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేస్తూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నడిపించారు. సత్యం, అహింస, సహనం, సామాజిక సమానత్వం, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి విలువలకు ఆయన ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు.గాంధీజీ జీవితం కేవలం స్వాతంత్ర్య పోరాటానికే పరిమితం కాలేదు. సమాజంలో వివక్ష తొలగించాలని, ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం లభించాలని ఆయన ఆకాంక్షించారు. పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారు. గ్రామాలు దేశానికి వెన్నెముకగా భావించి గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

**ప్రజాసేవలో గాంధీజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం**

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవలు అందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా చేరేలా బాధ్యతాయుతంగా పనిచేయడం ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనకు తమ వంతు సహకారం అందించవచ్చని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను ఓపికగా విని, వాటి పరిష్కారానికి కృషి చేయడం, కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించడం, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించడం వంటి అంశాలు ప్రజాసేవలో ఎంతో ముఖ్యమని తెలిపారు.

గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

మహాత్మా గాంధీ సాధారణ జీవన విధానాన్ని అనుసరిస్తూ అసాధారణమైన ఉద్యమాన్ని నడిపించారని, ఆయనలోని నిబద్ధత, నిజాయితీ, సహనం, అహింసా సిద్ధాంతాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. నేటి యువత గాంధీజీ జీవితాన్ని, ఆయన ఆలోచనలను తెలుసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సామరస్యం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను



నిర్వర్తించాలని, గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను జీవితంలో పాటించాలని సూచించారు.

**ఘన నివాళులు**

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హెప్సీబా రాణి, సీనియర్ అసిస్టెంట్ బక్తియారుద్దీన్, టైపిస్ట్ వేణుకుమార్, ఈ-పంచాయతీ ఆపరేటర్ అరవింద్ కుమార్, కార్యాలయ సబార్డినేట్లు రవితేజ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు.

# తడి హిప్పరగ గ్రామంలో వైభవంగా ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారి

కృషితో పేదల సొంతింటి కల సాకారం!

**మద్నూర్ అక్టోబర్. 02: ( ప్రజా జ్యోతి )** తెలంగాణలోని కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో తడి హిప్పర్గ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పండుగ వాతావరణం వ్యక్తమవుతోంది. ఇందులో భాగంగానే మద్నూర్ మండలం తడి హిప్పరగ గ్రామంలో మూడవ విడత కింద మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు ఈరోజు అధికారికంగా శంకుస్థాపన (ముగ్గు వేయడం) కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె గారు నేతృత్వం వహించగా, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి జాదవ్ గారు, ఉప సర్పంచ్ గారు, గ్రామ వి ఓ ఏ భీంరావు గారు మరియు మేస్త్రి కాంట్రాక్టర్ విశ్వజిత. గారు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల స్థలాల్లో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, ముగ్గులు వేసి నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ముఖ్య నాయకులు, । ప్రముఖుల సమక్షంలో..ఈ శుభకార్యక్రమంలో గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు, ప్రముఖులైన తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారి కృషి అమోఘం:ఈ సందర్భంగా సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె, పంచాయతీ కార్యదర్శి జ్యోతి జాదవ్ మరియు స్థానిక నాయకులు, లబ్ధిదారులు మాట్లాడుతూ... జుక్కల్ నియోజకవర్గంలో గూడు లేని ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేర్చాలనే సంకల్పంతో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని కొనియాడారు. ఆయన నిరంతర కృషి, పట్టుదల వల్లే తడి హిప్పర్గ గ్రామానికి మూడవ విడతలో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారికి ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,



ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో తమ సొంతింటి కల సాకారం కాబోతుండటంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందేలా చూస్తామని స్థానిక నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

## ఉగ్రవాయిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు

గ్రామసభలో అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చ..

జల అర్బన్ దివస్‌పై అవగాహన

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన సేవలను, ఆయన పాటించిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్య ఆశయాలను గుర్తు చేసుకున్నారు. మహాత్మా గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని సర్పంచ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనకు గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. గ్రామాల్లో పరిశుభ్రతను పాటించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవడం ద్వారా గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టవచ్చని తెలిపారు.

**గ్రామసభలో పలు అంశాలపై చర్చ**

గాంధీ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో వి.బి.జి. రామ్ గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలతో పాటు ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై గ్రామసభలో చర్చించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామసభ ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని అవసరమైన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

**నీటి సంరక్షణపై అవగాహన**

అనంతరం గ్రామంలో జల అర్బన్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి ప్రాధాన్యత, నీటి వనరుల సంరక్షణ, వర్షపు నీటిని ఒడిసిపట్టుకోవడం, నీటిని పొదుపుగా వినియోగించడం, గ్రామ పరిసరాల్లో పరిశుభ్రతను కాపాడుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేయాలని అధికారులు సూచించారు. నీటి వృథాను అరికట్టి, అందుబాటులో ఉన్న నీటి వనరులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, జీపీ ఓలు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మద్నూర్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు, ఉచిత మెగా వైద్య శిబిరం!

కామారెడ్డి జిల్లా మద్నూర్‌లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు.



**మద్నూర్ అక్టోబర్ 02: (ప్రజా జ్యోతి )** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మద్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు హాజరయ్యారు. చిన్న శేఖర్గ గ్రామానికి చెందిన యాదవ్ సూర్య వంశీ మాదిగ ఆధ్వర్యంలో,బాన్సువాడలోని సెవెన్ హిల్స్ మల్టి స్పెషలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరనికి ముందు మద్నూర్ మండల కేంద్రం లోని మహాత్మా గాంధీ, ఛత్రపతి శివాజీ, మహాత్మా బసవశ్వర, బాబాసాహెబ్ అంబేద్కర్, అన్న బహు సాటే ల విగ్రహలకు పూలమాలలు వేసినివాళులర్పించారు.శిబిరంలో వైద్య బృందం ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించింది.పేద, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు యాదవ్ సూర్య వంశీ మాదిగ తెలిపారు.

ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి నెలా ఒకసారి జుక్కల్ నియోజకవర్గంలోని ఒక్కో మండలంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని వెల్లడించారు.జుక్కల్ నియోజకవర్గనికి చెందిన వాడిగా తన వంతు సేవ చేసి ప్రజల ఋణం తీర్చుకునేందుకు గాను స్వచ్ఛందగా ముందుకు వచ్చి ప్రజలకు ఉచితంగా ఆరోగ్య శిబిరలను నిర్వహించడం జరుగుతుందని సూర్యావంశీ పేర్కొన్నారు. ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమం లో మద్నూర్ సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి,మాజి మార్కెట్ కమిటి చైర్మన్ నాగనాథ్ పాటిల్, కొడ్చిర సంగమేశ్వర్,బిజెపి నాయకులు రామగౌడ్, వెంకట్ కాళే,ఎం ఆర్ పి ఎస్ నాయకులు విజయ్ గాయాక్వాడ్, భుజంగ్, దశరథ్, సేవన్ హిల్స్ వైద్యులు డాక్టర్. వాగ్దేవి సామినేని జనరల్ మెడిసన్ పిజీసియాన్, డాక్టర్.కె. దివ్య భవాని గైనకాలజస్ట్,డాక్టర్. మధుకర్ సిరసు జనరల్ సర్జన్,డాక్టర్. శ్రీనివాస్ కేతావత్ కాన్సలెంట్ ఆర్థోపెడిక్,సేవన్ హిల్స్ అస్పత్రి యాజమాన్యం ప్రవీణ్ రెడ్డి,బోడ్కె హన్మంత్,లక్ష్మణ్,డి.గంగాధర్,అన్వర్, రాజేష్ తల్వరే, మరుతి మహారాజ్, తదితరులు పాల్గొన్నారు,

## పొలం పనికి వెళ్లిన రైతు పాముకాటుతో మృతి

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. పొలం పనులకు వెళ్లిన రైతు పాముకాటుకు గురై మృతి చెందాడు. గ్రామానికి చెందిన దుబ్బాక చిన్న పోచయ్య (50) శుక్రవారం పొలంలో పనులు చేస్తుండగా పాము కాటువేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.పాముకాటు అనంతరం పోచయ్యను కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించగా, మార్గమధ్యలోనే మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర విషాదానికి గురయ్యారు. మృతుడికి భార్య లక్ష్మి, కుమారుడు శ్రీకాంత్ ఉన్నారు. భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు



## క్యాసం పల్లి తండాలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**క్యాసం పల్లి తండా, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసం పల్లి తండా గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గాంధీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాణి, అంగన్వాడీ టీచర్ సుకన్యతో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలను, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. అహింస, సత్యం, శాంతి, స్వచ్ఛత వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## శబ్దిపూర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

గాంధీజీ ఆశయాలను ఆచరించడమే ఆయనకు నిజమైన నివాళి

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం శబ్దిపూర్ గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గాంధీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మతో పాటు ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. గ్రామాభివృద్ధితో పాటు పరిశుభ్రత, సామాజిక బాధ్యత, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.అనంతరం గ్రామంలో ప్రజలకు గాంధీజీ సిద్ధాంతాలు, ఆయన చూపిన అహింసా మార్గం, దేశం కోసం చేసిన త్యాగాలపై అవగాహన కల్పించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించేందుకు గ్రామస్థులంతా కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లింగం, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభ

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** గాంధీ జయంతి సందర్భంగా ఇస్రోజివాడి గ్రామ పంచాయతీలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం మల్లేశ్, ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, పంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు, వార్డు సభ్యులు మల్లి పెద్దమనెవ్వా, షేక్ అజీజ్, లోకోటి మోహన్ రావు, దుబ్బాక సంతోష్, కనకంటి లక్ష్మి, కొత్త బాలమణి, కొప్పుల సాయవ్వ, మదాని నవీన్ కుమార్, చెట్కూరి ప్రణీత్ కుమార్, గ్రామ మాజీ అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు గ్రామ వివిధ శాఖల అధికారులు ఏ ఈ ఓ దేవేంద్ర జిపిఓ రవి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కామారెడ్డిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి, అనంతరం గాంధీగంజ్‌లోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి మార్గాలు సమాజానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ప్రజలను ఏకం చేసిన విధానం చిరస్మరణీయమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్ కానుకంటి చిన్న సాయిలు, అశోక్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.



# ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**గోదావరిఖని :** గాంధీ జయంతి, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ. ముస్తఫా ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తాలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి మరియు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరై మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నగర మేయర్ మహంకాళి స్వామి , డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్ , కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ. ముస్తఫా , కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహనీయులను స్మరించుకున్నారు.గాంధీజీ, శాస్త్రిజీల ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకంఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ , మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ కేవలం ఒక వ్యక్తి కాదని, సత్యం, అహింస అనే ఆయుధాలతో ప్రపంచానికి కొత్త మార్గాన్ని చూపిన మహోన్నత శక్తి అని కొనియాడారు.1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించిన గాంధీజీ, దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కుల కోసం పోరాడి, అనంతరం భారతదేశానికి తిరిగి వచ్చి స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని గుర్తుచేశారు. సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి మహత్తర ఉద్యమాల ద్వారా దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిశను చూపారని తెలిపారు.అదేవిధంగా భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబరత, నిజాయితీ, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని అన్నారు. సాధారణ కుటుంబం నుంచి ఎదిగి దేశ ప్రధానమంత్రి స్థాయికి చేరుకున్న శాస్త్రి , తన సరళమైన జీవితం, నిస్వార్థ సేవ, అంకితభావంతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో సైనికుల ధైర్యాన్ని, రైతుల కృషిని దేశ నిర్మాణానికి సమానంగా గుర్తించిన శాస్త్రి "జై జవాన్ ? జై కిసాన్" అనే నినాదాన్ని దేశానికి అందించారని తెలిపారు. సరిహద్దుల్లో దేశాన్ని కాపాడే సైనికుడు, దేశానికి అన్నం అందించే రైతు ఇద్దరూ దేశానికి వెన్నెముకలని చాటి చెప్పిన మహానేత శాస్త్రి గారని అన్నారు.గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం, మత సామరస్యం వంటి ఆశయాలతో పాటు శాస్త్రిజీ చూపిన నిజాయితీ, నిరాడంబరత, దేశభక్తి, రైతులు?సైనికుల పట్ల గౌరవం నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.మహనీయుల జయంతులను కేవలం వేడుకలుగా నిర్వహించడం కాకుండా, వారి ఆశయాలను ఆచరణలో పెట్టడమే వారికి అందించే నిజమైన నివాళి అని అన్నారు. నేటి యువత గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జీవితాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదరబోయిన రవికుమార్, బొంతల రాజేష్, మారెల్లి రాజిరెడ్డి, తిప్పారపు శ్రీనివాస్, కార్పొరేటర్లు గట్ల రమేష్, నెలకంటి రాము, చుక్కల లావణ్య శ్రీనివాస్, ధూళికట్ట సతీష్, ఫజల్, మాటూరి సత్య ప్రసాద్, వద్లూరి రవి, సాగి సంతోష్ రావు, శంకర్ నాయక్, కొమ్ము స్వప్న వేణు, కన్నూరి భాగ్యలక్ష్మి శంకర్, తిప్పారపు మానస శరత్, సహజ రాజేందర్, ఆసిఫ్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలు భాస్కర్, పంజా శ్రీనివాస్, నజీమొద్దీన్, మొహీన్, గఫూర్, మారుపాక శంకర్, ఆడెపు రవి, గుండేటి శంకర్, నర్సోజీ, యాద వెంకటరమణ, మాజీ కార్పొరేటర్లు, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనారిటీ సెల్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ , మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే

## డిమాండ్స్ డే కార్యక్రమం కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రం



**రామాయంపేట** దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరిం చాలని ఐజేయూ పిలుపుమేరకు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలో డిమాండ్స్ డే నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం కలెక్టర్ ఎఓ యూనుస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు ఎ.శంకర్ దయాళ్ చారి మాట్లాడుతూ సమాజంలో పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినంగా పాటిస్తున్నట్లు తెలిపారు.సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఈ రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, ఆధునిక యుగానికి అనువైన విధాన సిఫార్సులను రూపొందించడానికి ఒక కొత్త మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయడం అత్యవసరమని తెలిపారు.పాత్రికేయులు,మీడియా సంస్థల భద్రత కోసం ఒక ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలని పేర్కొన్నారు.పత్రికా రంగం భారత ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పనిచేస్తుందని స్వతంత్ర, సురక్షితమైన మీడియా వాతావరణం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి పునాది.శారీరక దాడులు,ఏకపక్ష నిర్బంధాలు,ఆన్‌లైన్ వేధింపులు,సంస్థాగత బెదిరింపులను ఎక్కువగా ఎదుర్కొంటున్నారని తెలిపారు. మీడియా సిబ్బంది తమ విధులను నిర్భయంగా నిర్వర్తించేలా చూడటానికి,కేంద్ర ప్రభుత్వం పాత్రికేయులను,మీడియా సిబ్బందిని,వార్తా సంస్థలను హింస,అనుచిత అణచివేత నుండి కాపాడే ఒక పటిష్టమైన,స్వతంత్ర జాతీయ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.1955, 1958 చట్టాల కింద మొదటగా హామీ ఇవ్వబడిన ప్రత్యేక రక్షణలను తక్షణమే పునరుద్ధరించాలని పేర్కొన్నారు.మీడియా ఉద్యోగుల కోసం రెండు దశాబ్దాల క్రితం 2007లో ఏర్పాటు చేయబడిందని జీవన వ్యయాలు,ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగినప్పటికీ, ప్రభుత్వ,కార్పొరేట్ రంగాలలో జీతాలు ఎప్పటికప్పుడు సవరించబడుతున్నప్పటికీమీడియా కార్మికులకు చట్టబద్ధమైన వేతన నవీకరణలు అందలేదని తెలిపారు.ముద్రణ,ప్రసార మరియు డిజిటల్ మీడియా సిబ్బందిని కలుపుకొని, న్యాయమైన,ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సర్దుబాటు చేయబడిన పరిహార నిర్మాణాలను సిఫార్సు చేయడానికి ఒక కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.రాష్ట్రంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ళు,ఇళ్లస్థలాల సమస్య పరిష్కరించడంతో పాటు ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని,జర్నలిస్టులపై నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తగిన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సంతోష్ కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీ.జి. శ్రీనివాస్ శర్మ,ఐజేయూ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బొందుగుల నాగరాజు,ప్రెస్ క్లబ్ కోశాధికారి అశోక్, గౌరవ సలహాదారులు ఫారూక్ హుస్సేన్,శ్రీధర్, హరినాథ్,గౌరవ అధ్యక్షులు కామాటి కృష్ణ,సీనియర్ జర్నలిస్టులు,యూనియన్ బాధ్యులు రమేష్ గౌడ్,నగేష్,శివ చరణ్,ప్రకాష్,రామ కృష్ణ గౌడ్,కృష్ణ గౌడ్,రాజశేఖర్, బోనగిరి చంద్రశేఖర్,గోవర్ధన్ రెడ్డి, చింతల రమేష్,ఖయ్యూం, యూసుఫ్ అలీ,సఫ్దర్, హమీద్,రాము పటేరి,నరేందర్, నర్సింహులు,సత్యనారాయణ,బైరవరెడ్డి, రాంచందర్ రెడ్డి,గిరి,శ్రీహరి గౌడ్,కార్తీక్ సాయి,ఆంజనేయులు గౌడ్, సుభాష్,రాఘవులు,జనార్దన్,రఘు,స్వాగత్ రాజు,శ్రీను, రాజ శేఖర్,అల్లాడి శేఖర్,లక్ష్మి నారాయణ,మురళీధర్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జైలు జీవితం మార్పునకు వేదిక కావాలి



**కరీంనగర్ :** జైలు జీవితం మార్పునకు వేదిక కావాలని గతం గురించి ఆలోచించకుండా ఇక్కడున్న సౌకర్యాలతో స్కిల్స్ పెంచుకుంటూ,చదువు నేర్చుకుంటూ బయటకు వెళ్లిన తర్వాత మంచి పౌరులుగా ఉన్నత స్థాయిలో ఉండేలా బాటలు వేసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఖైదీలకు సూచించారు.మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లాకేంద్రంలోని జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి శివకుమార్, కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే స్థానిక సంస్థలు, శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జైలు సిబ్బంది ఖైదీల సంక్షేమం, నైపుణ్యాలు పెంచేందుకు అందిస్తున్న శిక్షణ వివరాలు, పెట్రోల్ బంకు, అప్రెంటిషిప్ ద్వారా కల్పిస్తున్న ఉపాధి, వసతి, కౌన్సెలింగ్, వైద్య సౌకర్యాలు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఖైదీల కుటుంబ సభ్యుల్లో అనారోగ్యం బారిన పడితే అవసరమైన వైద్యసాయం, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా ఖైదీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు.ఖైదీల సంక్షేమం కోసం జైలు వెల్ఫేర్ సొసైటీ తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.జైలు జీవితం ఖైదీలలో పరివర్తన తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా జడ్జి శివకుమార్ మాట్లాడుతూ.సత్యం, అహింస అనే ఆయుధాలు ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు గాంధీజీ అని పేర్కొన్నారు. జైలు అంటే శిక్షించే స్థలం కాదని ఖైదీలను సంస్కరించే ప్రదేశమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మహాత్మా గాంధీ ఎన్నో రోజులు జైలు జీవితం గడిపారన్నారు. గాంధీజీ జైలు జీవితంలోనే క్రమశిక్షణ నేర్చుకొని రామాయణం ఇతర పుస్తకాలు చదివి జ్ఞానం పెంచుకున్నారన్నారు. జైలు జీవితం శిక్షకాలం కాదని ఆధ్యాత్మిక శిక్షణ కేంద్రం అని గాంధీజీ చెప్పినట్లు జడ్జి పేర్కొన్నారు. ఖైదీల సంక్షేమానికి వైద్య సేవలు, ఉల్లాసంగా గడపడానికి యోగ విద్య , ఇతర ఆటల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సెక్రటరీ యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ.జైలుకు వచ్చిన తర్వాత స్వేచ్ఛ అంటే తెలుస్తుందని కోపం, ప్రతీకారం తగ్గించుకోవాలని ఖైదీలకు సూచించారు. సమస్య వచ్చినప్పుడు ఆందోళన చెందకుండా, భావోద్వేగాలను నియంత్రించుకొని ప్రశాంతంగా ఆలోచించి ముందుకు సాగాలని పేర్కొన్నారు. గతం మన చేతుల్లో లేదని.. మన భవిష్యత్తు ఎలా ఉండాలో నిర్ణయించుకొని ముందుకు సాగాలని ఖైదీలకు సూచించారు. జైలు నుంచి బయటకు వెళ్లేటప్పటికీ మన కుటుంబ సభ్యులకు మనలో మారిన మనిషి కనిపించాలన్నారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ.ఇక్కడున్న సౌకర్యాలు, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణను సద్వినియోగం చేసుకొని బాధ్యత కలిగిన మనిషిలాగా బయటకు వెళ్లాలని ఖైదీలకు సూచించారు.కోపంలో నిర్ణయం తీసుకుంటే తర్వాత బాధపడతారని.. కొత్త ఆలోచనలతో మనల్ని మనం ఆవిష్కరించుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాకారుల పాటలు, చిన్నారుల నృత్యాలు అలరించాయి. అనంతరం పాటల పోటీల్లో ప్రతిప కనబరిచిన ఖైదీలకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో జైలు శాఖ అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# రాఘవాపూర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు -- గ్రామసభ నిర్వహణ**





**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం రాఘవాపూర్ గ్రామంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామంలోని గాంధీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ ఎడ్ల వినీల నరేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలను, సత్యం, అహింస, శాంతి, గ్రామ స్వరాజ్యం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు.అనంతరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వీబీజీఆర్ఎం (ఎదీ+=వీ) గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై గ్రామసభలో చర్చించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామసభల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. గ్రామంలో ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వినీల నరేష్, ఉపసర్పంచ్ నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవీలత, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడి ఆశయాలను ఆచరించడమే ఘన నివాళి

**కూకట్‌పల్లి :** మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్?1లో గాంధీజీ విగ్రహానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను అధికారులు గుర్తుచేసుకున్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజా సేవలో నిజాయితీ, బాధ్యతాయుతమైన విధానాలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.అనంతరం కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ డైరెక్టర్ (యూబీడీ), మేనేజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది గాంధీజీకి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

**కరీంనగర్ :** బతుకమ్మ పండుగ సందర్భంగా సీతారాంపూర్ 23వ డివిజన్ బృందావన్ కాలనీలో పేద మహిళలకు కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్ చీరలను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్న సంప్రదాయంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజల సంతోషంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు అండగా నిలిచి సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. మహిళలందరూ బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు ఇక రిటైర్మెంటేనా?

**సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల భూదోపిడి ఆధారాలు చూపించలేదన్నదే బిఆర్ఎస్ నాయకుల బాదట**

**ముందున్నది మొసళ్ల పండగ**

**బిఆర్ఎస్ నాయకులకు ఎందుకంత తొందర**

**సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ :** సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ భారీ సక్సెస్ కావడంతో బిఆర్ఎస్ నాయకులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ముఖరంపురలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రాబోయే రోజుల్లో సిరిసిల్లను కాంగ్రెస్ గెలుచుకోవడం ఖాయం ఇక్కడి నుండి మంత్రి పదవి ఇస్తామని ప్రకటిస్తే బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ ను ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించారని మొత్తం మీద భవిష్యత్తులో బిఆర్ఎస్ గెలిచే అవకాశం లేకున్నా ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులంతా కలిసి కేసీఆర్ ఇక రటైర్మెంటే అని చెప్పకనే చెప్పారని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.కేసీఆర్ అందుకే ఫాంహౌస్ లో నుండి బయటకు రావడం లేదని అన్నారు.ఒకవైపు బీఆర్ఎస్ నాయకుల భూదోపిడి పై విచారణ జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల మీటింగులో ఆధారాలు చూపించలేదని బిఆర్ఎస్ నాయకులు బాద పడుతున్నారని అన్నీ ఆధారాలు ప్రజల ముందు ఉంచుతారని ముందున్నది మొసళ్ల పండుగ బిఆర్ఎస్ నాయకులకు ఎందుకంత తొందర అని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.ఈ విలేఖరుల సమావేశంలో జీడి రమేష్,ఎండి చాంద్,ముక్క భాస్కర్,మహమ్మద్ భారీ,కుర్ర పోచయ్య,షబానా మహమ్మద్,అస్తపురం రమేష్, బషీర్,సాయిరాం,మాసుం ఖాన్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఎంబ్రాయిడరీ ఫోటోను కేంద్ర మంత్రి బండి సంజయ్ కు అందజేత..

**జమ్మికుంట :** గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, పర్యటనలో బాగంగా జమ్మికుంటకు విచ్చేసిన సందర్భంగా భాను టైలర్ నిర్వాహకులు భాను, శిరీష, అడ్వకేట్ దూడపాక శ్రీనివాస్,లు కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మిషన్ పై వేసిన బండి సంజయ్ కుమార్, పోటోను వారికి జ్ఞాపికగా అందజేశారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగాడి కృష్ణారెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, జీడి మల్లేశం, కొలకాని రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాను టైలర్ ప్రతిభను కేంద్ర మంత్రి ప్రశంసించారు.

## గుడిబండలో ఘనంగా భూదానం

**ఆలయాలకు రెండెకరాల వ్యవసాయ భూమి విరాళం**

**కోదాడ :** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఒక గొప్ప దాతృత్వ కార్యక్రమం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఎరగాని గాంధీ పుట్టినరోజును పురస్కరించుకుని, ఆయన జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆలయాలకు భారీ భూదానాన్ని ప్రకటించారు.ఎరగాని గాంధీ చివరి కోరిక మేరకు, ఆయన కుమారుడు మరియు కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న యారగని రామయ్య ఈ ఉదార నిర్ణయాన్ని తీసుకున్నారు. గుడిబండ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయమునకు ఒక ఎకరం, అలాగే కొత్త గుడిబండ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయమునకు ఒక ఎకరం చొప్పున మొత్తం రెండెకరాల వ్యవసాయ భూమిని విరాళంగా (భూదానం) అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమికి సంబంధించిన పత్రాలను అందజేయడం జరిగింది. గుడిబండ గ్రామ ప్రజల తరఫున దాత యారగని రామయ్యకు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక